ANDHRA JYOTI, VIJAYAWADA Regd. No. H/VJ 37

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ఉదయం ★★★ Telephones : 74212, 74343

121968

సంపుటి 15
సంచిక 45

విజయవాడ, ఆగస్టు 14, 1974 బుధవారం

6 పేజీలు
25 పైసలు

పసిపాప విక్రయం

బెంగుళూరు, ఆగస్టు 13— బెంగుళూరు కార్పొరేషన్ సమావేశ గృహ సమీపాలు అప్పుడే పుట్టిన ఒక పాపను 20 రూపాయలకు అమ్మివేశారని కార్పొరేషన్ కౌన్సిలర్ ఒకరు తెలియచేశారు.

ఆ పాప తల్లి దండ్రులకు ఇవ్వవలసిన మామూళ్ళు ఇవ్వలేని నిరుపేదలు అ పసిపాపను అమ్మివేసినట్లు కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో ఆ కౌన్సిలరు పేర్కొన్నారు.

ఆ సమస్యలను పరిష్కరించి, ఆ పాపను తిరిగి తల్లికి వాప్పగించడం జరిగిందని కమిషనరు తెలియచేశారు.

స్త్రీపై సాధువు అత్యాచారం

పూనా, ఆగస్టు 13—

"బాబా" అనే పేరుతో విమతకెక్కిన ఒక సాధువు ఏడేండ్ల కతిన కఠోరాగార శిక్షతోనాటు. పెయ్యి రూపాయల జరిమానాను నాలిక ఆపరేషన్ పెనాల్టీ విధించాడు. "మతకర్మల" పేరుతో ఒక స్త్రీపై అత్యాచారం జరిపాడని ఈ సాధువుపై అభియోగం చేశారు.

"ఈ సంఘటన అందరికీ కనువిప్పు కల్గించాలి" అని తీర్పు చెబుతూ న్యాయమూర్తి పేర్కొన్నారు.

'కేంద్ర విశ్వవిద్యాలయంలో ప్రవేశానికి రాష్ట్ర విద్యార్థులకు ఇబ్బందులుండవు'

అసెంబ్లీలో ముఖ్యమంత్రి వెంగళరావు హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 13— కొత్తగా ఏర్పాటుకాబోతున్న కేంద్ర విశ్వవిద్యాలయం రాష్ట్ర లోని విద్యార్థులకు ఎక్కువ సమయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు శాసనసభలో వెల్లడించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రద్ధగా చేసుకుని ముఖ్యమంత్రి, కేంద్ర విశ్వవిద్యాలయాలలో రిజర్వేషన్లు అంగాన్ని కేంద్రంతో ప్రస్తావించారని రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టినట్టు అన్నారు. కొత్త విశ్వవిద్యాలయం అకడమిక్ కౌన్సిల్ రాష్ట్రానికి గిట్టని వారితో నిండాలని కోరుతున్నామని ఆయన చెప్పారు.

కేంద్ర విశ్వవిద్యాలయానికి స్పెషల్ ఆఫీసరుగా ఒకటి ప్రాంతం వ్యక్తిని ఎందుకు నియమించారని సభ్యులు ప్రశ్నించగా, రాష్ట్రంలో ని వ్యక్తిని నియమిస్తే ప్రాంతీయవాదాలకు తావుకాయని అన్నారు. సమయంకోసం ఎదురుచూస్తున్న కొందరు వార్తాపత్రికలు ఆ వ్యక్తి తెలంగాణావాడా, ఆంధ్రుడా అన్న ప్రశ్నలు లేవనెత్తుతారని ఆయన చెప్పారు.

సభ్యుల ప్రశ్నకు కింద కేంద్రం తన వాగ్దానాన్ని నిలబెట్టుకునేందుకు తనకు అంగీకారంగా వున్నదని. వచ్చే అనుబంధ యూనివర్సిటీ పి 15 కోట్లు అర్థసాయానికి కేంద్రం అంగీకరించిందని ముఖ్యమంత్రి చెప్పారు.

ఎమ్మెల్సీల విషయంలో ఆందోళన చెందవలసింది ఏమీలేదు. పార్టీమైన పద్ధతిలో నిన్నటిని ఈ విషయంలో ప్రభుత్వం గైకొంటుందని శ్రీ వెంగళరావు అన్నారు.

అంతకుముందు శ్రీ ఎ. శ్రీరాములు మాట్లాడుతూ కేంద్ర విశ్వవిద్యాలయం రాష్ట్ర లో ఏర్పడ్డ తరువాత శ్రీ మాడల్ హౌస్ వార్డులోని చేసిన ప్రకటనను ప్రస్తావించి దానిలోని విషయాలు ఒకదానికొకటి పొంతన లేకుండా వున్నాయని అన్నారు.

అంతకుముందు విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు ప్రశ్నకు సమాధానం చెబుతూ కొత్త విశ్వవిద్యాలయంలో టెక్నికల్ ఎడ్యుకేషన్ ప్రారంభించే విషయం పరిశీలించడం జరుగుతుందని చెప్పారు.

అసెంబ్లీలో కాఫీ త్రాగవచ్చునా ?

మద్రాసు, ఆగస్టు 13— శాసనసభలో ఒక సభ్యుడు కాఫీ పేలింపవచ్చునా?

తమిళనాడు శాసనసభలో నేడు ఈ ప్రశ్న తలెత్తింది.

కాఫీ తమకు సిటుపర్దకు శేషం పేలింగా కోరారని. అయితే అసెంబ్లీ పార్టీ సభ్యులు పేలకుండా అలా చేయకుండా విచారించాడని ఎ. డి. ఎం. కె. సభ్యుడు శ్రీ కోవై చెళియన్ ఫిర్యాదు చేశారు.

అధికారపక్షం సభ్యులు సభలో కాఫీ త్రాగడానికి అనుమతిస్తుండగా తనను ఎందుకు నిరాకరిస్తున్నారని, ఈ తేడా ఎందుకని ఆయన ప్రశ్నించారు.

సభాపతి సభ్యుని పాయింట్‌ను అమోదించారు.

విజయవాడలో అధిక ధరలకు నిరసనగా ప్రదర్శనలు

రెండవరోజున 90మంది స్త్రీలు, 98 పురుషులు అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 13— అధిక ధరలకు నిరసనగా నేటి ఉదయం కాలూరాపేట వద్ద 144 నిషేధాజ్ఞను ఉల్లంఘించి ప్రదర్శనను నిర్వహించారు. ఆందోళనకారులు పోలీసులు 188 మందిని అరెస్టు చేశారు.

అరెస్టు అయినవారిలో 98 మంది పురుషులు 90 మంది మహిళలు ఉన్నారు.

మహిళా కార్మికుల శ్రీమతి మోటూరు ఉదయం, మాదిరెడ్డి సూర్యకాంతి, దండమూడి విజయలక్ష్మి, పద్మావతి యడ్లపల్లి నాయకత్వం వహించారు.

ఈ విషయం యూనియన్ అధ్యక్షుడు అని విలేకరులకు చెప్పారు.

నేడు అరెస్టు చేసిన 188 మంది విడుదలకు ఏర్పాటు చేస్తున్నారు.

ఇప్పటి వరకు అరెస్టు అయిన 111 మందిలో ఎనిమిదిమంది వయస్సు అధికారి మ్యాజిస్ట్రేట్ ప్రకటించిన మేరకు శ్రీ మల్లారెడ్డి వద్ద హాజరు పేజీగా వారికి 23వ తేదీవరకు రిమాండు ఇస్తున్నట్టు తెలియజేశారు.

శాంతి భద్రతల రక్షణకు ప్రభుత్వం కృత నిశ్చయం

సి.పి.ఎం. ఉద్యమం దృష్ట్యా ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 13— శాంతిని చేతిలో తీసుకొని వ్యవహరించడానికి ఎవరినీ సహించం అనుమతించబడదు. శాంతి యత్నాలు ఎన్నిటికీ నూ ప్రభుత్వం శాంతి భద్రతలను పరిరక్షిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు రాష్ట్ర శాసన సభలో ప్రకటించారు.

ఖమ్మం జిల్లాలో మార్క్సిస్టు కార్యకర్తల అరెస్టుల గురించి మార్క్సిస్టు సభ్యుడు శ్రీ ఎం ఓంకారి లేవనెత్తినప్పుడు ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేశారు.

తమిళనాడులో మాదిరిగా ఆగస్టు 12 నుంచి 14 వరకు దొంగ కల్లాల వలికిపోవ ఉద్యమాన్ని విరమించడానికి తలపెట్టిందని తమిళనాడులో ఈ ఉద్యమం లూటీలకు దారితీసిందని ముఖ్యమంత్రి చెప్పారు.

ఖమ్మం జిల్లాలో అటువంటి దౌర్జన్యాలు జరిగి ఉండకుండా చూడవలసిన అధికారులు కల్పించుకున్నారని. విషేధాజ్ఞలు జారీ చేశారని. మార్క్సిస్టు జిల్లా కార్యదర్శి పి హెచ్. లక్ష్మీనరసయ్య, శ్రీ ఎం. కిషన్ రావుతో సహా మొత్తం 21 మంది కార్యకర్తలను కస్టడీలో తీసుకున్నారని ఆయన తెలియజేశారు.

ఈ అరెస్టులలో రాజకీయ కక్షలు ఏమీ లేవని ముఖ్యమంత్రి చెప్పారు. నిరసన కూడా సి. పి. ఐ. దొంగ కల్లాల వలికి తీసే ఉద్యమం జరిపిందని. ఆ సందర్భంగా వారిపై పెట్టిన చందా వేసుకోడాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకుంటూ ఉత్తర్వు చేసినట్టు ఆయన అన్నారు.

"దొంగ కల్లాల వలికితీత ఉద్యమం ప్రశాంతంగా జరిగితే నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. అయితే, కొందరు తమ చేతిలో తీసుకోవడాన్ని మాత్రం నేను అనుమతించలేను" అని శ్రీ వెంగళరావు వివరించారు.

విద్యార్థులలో అశాంతి కారణంగా అనేక సార్లు ఎస్. డి. కాలేజీ, వారంగల్ మూసివేస్తున్నట్టు ఆగస్టు నెల కొండపల్లి తదిన అధికారులు ప్రకటించారు.

నాగార్జున సాగర్ రెండవదశ ప్రసక్తి లేదని ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 13— కృష్ణా జలాల వివాదంపై ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు దృష్ట్యా నాగార్జునసాగర్ రెండవదశ నిర్మాణం ప్రసక్తి లేదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు శాసన మండలిలో స్పష్టం చేశారు.

ప్రస్తుత మొదటి దశ నిర్మాణం పూర్తి చేసినప్పుడు, మన దగ్గరలం, ఇటువంటి అంతరాల ప్రకారం కాలువలను పూర్తిగా నిర్మించడానికి 100 కోట్లు కావాలి. అంత డబ్బులేదు అని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ పీ. మాధవరెడ్డి వంకటనారాయణ వేసిన ఒక ఉపప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు శాసన మండలిలో స్పష్టం చేశారు.

శ్రీ వై. బి. కృష్ణారావు వేసిన ప్రధాన ప్రశ్నకు సమాధానం ఏటినాడుదల కాలమంత్రి శ్రీ బి. కృష్ణమూర్తినాయుడు సమాధానం చెబుతూ నాగార్జునసాగర్ ఎడమ కాల్వమంచి హైలెవెల్ కెనాల్ నిర్మాణం చేసే కార్యక్రమం ఏదీ ప్రభుత్వానికి లేదు. ఈ నిర్మాణం సాంకేతికంగా సాధ్యం కాదని, ఆర్థికపాటి కూడా కాదని మంత్రి అన్నారు.

ఎడమ కాల్వను కలుపుచేయడానికి పోడిగిసే తెలంగాణా ప్రాంతంలో 88 లక్షల ఎకరాలు సాగుకు నీరవుతుంది. ఈ కాల్వ కింద అనుకున్నంత విస్తీర్ణంలో సాగు ఇదికి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు చేపట్టడం లాభసాటి కాకపోవచ్చని కూడా ముఖ్యమంత్రి తెలియచేశారు.

కొయిల్ సాగర్ ప్రాజెక్టు

మహబూబ్‌నగర్ జిల్లాలో కొయిల్ సాగర్ ప్రాజెక్టు లెఫ్ట్ పెండాలన్న ప్రతిపాదన ప్రభుత్వం ముందు వున్నదని శ్రీ పి. నర్సారెడ్డి వేసిన ప్రశ్నకు మంత్రి శ్రీ కృష్ణమూర్తినాయుడు తెలియచేశారు. వాకెకు రిజర్వ్ పెట్టేందుకు ఆలోచిస్తూ పూర్తి అవుతుంది. ఆ తర్వాత ఎంత కర్చు అవుతుందో అంచనా వేయడం జరుగుతుందని మంత్రి తెలియచేశారు.

హనుమంతయ్య సంఘం సిఫారసుల అమలు

శ్రీ కె హనుమంతయ్య అధ్యక్షతన ఏర్పడిన పరిశీలనా సంస్కరణల సంఘ సిఫారసులను మొట్టమొదట పరిపాలనలో అమలుజరిపే కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిపారు. అందుకు తర్వాత గ్రామీణ, అభివృద్ధి శాఖలను సమన్వయ పరచడం జరిగిందని శ్రీ డి. సూర్యప్రకాశరావు వేసిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానంగా చెప్పారు.

ఇదే విధంగా తగ్గించేందుకు వివిధ శాఖలలో తీవ్రంగా కృషి జరుగుతున్నది. అందుకే ఈ సంవత్సరం జిల్లా అధికారి, అధికార ప్రముఖులను పిలిచింది. వారితో జిల్లా సమస్యలను చర్చించి, ఏ సమస్యలకు ఏ సమస్యలను పరిష్కరించేందుకు కృషి ప్రారంభమైనదని ముఖ్యమంత్రి వివరించారు.

పొగగొట్టంలో లక్షకు పైగా గుప్తధనం

బ్యాంకి ప్యూన్ ఇంట్లో పట్టివేత

బెంగుళూరు, ఆగస్టు 13— గుప్త ధనాన్ని వెలికితీసే ప్రయత్నంలో వున్న అదాయ పన్ను శాఖ అధికారులు, ఉన్నత వర్గాల వారితో పాటు ప్యూన్లను కూడా విడిచిపెట్టలేదు.

ఇక్కడికి 98 కి.మీ. దూరంలో వున్న మాండ్యాలో ఒక బ్యాంకి "హెడ్ ప్యూన్" ఇంటిని అధికారులు సోదాచేయగా మొత్తం 1.18,000 రూపాయల మేరకు "లెక్కకు" రాని సొమ్ము పట్టుబడింది.

ఆ సొమ్ము కూడా ఇంట్లో దాచారహస్య ప్రదేశంలో పిల్లలతనపడి వున్నట్టు అధికారులు చెప్పారు వంట గదిలోని పొగగొట్టంలో అమర్చిన ఒక "రహస్య" అరలో ఈ డబ్బును అధికారులు కనిపించారు.

అధికారులు కనిపించిన కుటుంబం వారు అతని ఇంటిపై దాడిజరిపారు. ఆ ప్యూను ఎంపవలసిన, అదాయపు పన్ను చెల్లించేవాడని అధికారులలో ఒకరు చెప్పారు.

లోకం తీరు

"అసలు నన్నడిగితే ఈ ఇంగ్లీషు వైద్యం మూలంగానే తెలుగు వైద్యం అభివృద్ధి కావడంలేదు ఎం. బి. బి. ఎస్.ను తీసేసి ఆయుర్వేదం మాత్రమే వుండేటట్టు చేస్తే బావుంటుంది!"

నిక్సన్ విదేశాంగ విధానం కొనసాగింపు

అమెరికా కొత్త ప్రెసిడెంట్ జెరాల్డ్ ఫోర్డ్ పునరుద్ఘాటన

వాషింగ్టన్, ఆగస్టు 13— రిచర్డ్ నిక్సన్ అనుసరించిన విదేశాంగ విధానాన్ని తాను కూడా కొనసాగించగలనని ప్రెసిడెంట్ జెరాల్డ్ ఫోర్డ్ పునరుద్ఘాటించారు. రిచర్డ్ నిక్సన్ అనుసరించిన విదేశాంగ విధానం "శక్తిమంతమైనది"గా కూడా ప్రెసిడెంట్ జెరాల్డ్ ఫోర్డ్ అభివర్ణించారు.

అమెరికా కాంగ్రెసు ఉపయోగపడేలను ఉద్దేశించి నిన్న రాత్రి ప్రెసిడెంట్ జెరాల్డ్ ఫోర్డ్ ప్రసంగిస్తూ, అమెరికా ఆంతరంగిక అర్థిక పరిస్థితిని గురించి, ద్రవ్యోల్బణం అరికట్టవలసిన అవసరతను గురించి వివరించారు.

తాను అనుసరించే విదేశాంగ విధానానికి సంబంధించిన "మార్గదర్శక సూత్రాలను" కూడా ప్రెసిడెంట్ జెరాల్డ్ ఫోర్డ్ వివరించారు.

దక్షిణ ఆసియా, లేక హిందూమహాసముద్రంలో అమెరికా నౌకాదళం ఉనికి లేదా రహస్యా, చైనాలపట్ల అనుసరించే విధానంలో కూడా నిక్సన్ అనుసరించిన విదేశాంగ విధానాన్ని తాను కొనసాగించగలనని ప్రెసిడెంట్ అన్నారు.

అటు అమెరికా, యూరప్‌ల పట్ల కూడా నిక్సన్ కొనసాగించిన విధానాన్ని తాను అనుసరించగలనని అన్నారు.

విధానాలలో మార్పువుండదు. అదే విధంగా ఆ సమస్యతతో సమర్థించి జరగదు పోస్తు అన్నారు.

అంతరంగిక అర్థిక వ్యవస్థను గురించి ఆయన ప్రస్తావించి, కార్మికులు, శ్రామికులు తమ కష్టాలు కూడా ఓర్పుతో వ్యవహరించాలని అన్నారు. వేతనాలు, ధరల విషయంలో ఓర్పుని ప్రదర్శించాలని కోరారు.

అర్థిక వ్యవస్థలో ఒక రంగం లేక రెండు భాగాలు తమకు తోచినరీతిలో వ్యవహరించితే ఇతరులను త్యాగం చేయవలసిందిగా అమెరికా ప్రెసిడెంట్ కోరాడు అని అన్నారు

అర్థిక పరిస్థితి పరిశీలనకు కార్మిక, పారిశ్రామిక వ్యవహారాల శాఖ అధికారుల సింగ్రాగ సమావేశం ఎప్పటి చేసినట్టు తెలిపారు.

ద్రవ్యోల్బణం అదుపులో కి తీసుకురావడమే తన ప్రథమ కర్తవ్యంగా పేర్కొన్నారు

(మిగతా 3 వ పేజీలో)

హైదరాబాద్ విద్యార్థుల ప్రదర్శన

సెంట్రల్ యూనివర్సిటీ స్పెషల్ ఆఫీసరు నియామకంపై నిరసనగా

హైదరాబాద్, ఆగస్టు 13— కేంద్ర విశ్వవిద్యాలయం స్పెషల్ ఆఫీసరుగా శ్రీ గురుదత్ సింగ్ నియామకంపట నిరసన తెలుపుతూ నేడు అసెంబ్లీ ముందు ఉస్మానియా విద్యార్థులు ప్రదర్శన జరిపారు.

స్థానికుని ఆ పదవిలో నియమించాలని వారు కోరారు. ఉస్మానియా యూనివర్సిటీలోని ఒక్క డిపార్టుమెంటును కేంద్ర విశ్వవిద్యాలయానికి బదిలీ చేయరాదని కూడా వారు కోరారు.

కర్ణాటకలో ప్రభుత్వ యూనివర్సిటీలో కండక్ట్ అయిన పరీక్షలను తీవ్ర అక్రమ పద్ధతులకు వ్యతిరేకంగా విద్యార్థులు ఎదుర్కొంటున్నట్టు బెంగుళూరు వార్త.

మహారాష్ట్ర అసెంబ్లీ నుంచి పదముగ్గురి బహిష్కరణ

బొంబాయి, ఆగస్టు 13— మహారాష్ట్ర అసెంబ్లీకి ప్రతిపక్ష పార్టీ, కర్కర్పీ పార్టీ, పీసంట్స్ పార్టీ, మార్క్సిస్టు పార్టీ, ఇనపక్షాలకు చెందిన 13 మంది సభ్యులను శాసనసభ ఈ సమావేశాలలో మిగిలిన కాలానికి సస్పెండ్ చేస్తారు.

నేడు తెరిగి మధ్యాహ్నం సమావేశమయిన సభను శాసనసభ స్పీకర్ మహారాష్ట్ర మంత్రి శ్రీ ఎస్. ఎం. కద్రీ ఈ మేరకు తీర్మానాన్ని ప్రవేశపెట్టగా మూకవాణి ఓటుతో ఆమోదించారు.

అసెంబ్లీలో పది మంది బహిష్కరణ

తన ఆదేశాలను అంగీకరించక, పదే పదే పని కార్యక్రమాలకు అడ్డుగులుతున్నందున పది మంది ప్రతిపక్ష సభ్యులను ఇదివరకు సస్పెండ్ చేస్తున్నట్టు సభ్యులకు తెలియచేసారు.

అనంతరం ఆయన అరగంట సేపు సభను వాయిదా వేశారు.

కౌన్సిల్ అధ్యక్షుని ఆదేశం

మహారాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో నేడు పని కార్యక్రమాలకు అడ్డుతగులుతున్నందున, 11 మంది పరిషత్ సభ్యులను సభ నిడిచి వెళ్ళవలసిందిగా చైర్మన్ శ్రీ బి.ఎస్. పేజ్ ఆదేశించారు.

అనంతరం ఆయన అరగంట సేపు సభను వాయిదా వేశారు.

గుప్తధనాన్ని వెలికి తీయడానికి గట్టి చర్యలు: లోకసభలో పలువురి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 13— రెండవ పైకప్పు బల్లపై నేడు లోకసభలో తర్జనభర్జనల్లో ప్రతిపక్షాలకు. కాంగ్రెసు పార్టీకి చెందిన సభ్యులు గుప్తధనం వెలికి తీయడానికి సరియైన తర్కలు గైకొనవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

దేశంలో అర్థిక వంక్రోడు నుంచి బయటపడాలంటే ప్రభుత్వరంగం సంపదను సక్రమంగా వినియోగించడం. అర్థిక క్రమశిక్షణతో పాటు గుప్తధనం వెలికి తీయడం అవసరమని సభ్యులు చెప్పారు.

గుప్తధనాన్ని వెలికితీయవలసిన అవసరత కలదని శ్రీ మధులిమాయేతోపాటు సీనియర్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ డి. ఎన్ తివారీకూడా పేర్కొన్నారు.

పెద్ద వ్యాపారసంస్థలకు అనుగుణంగా అర్థనీతులు రూపొందించడంలో ప్రభుత్వం పెద్ద పారిశ్రామికులతో కుమ్మక్కవుతున్నదని శ్రీ మధులిమాయే ఆరోపించారు.

అర్థనీతులక్రింద స్థాపించబడిన సొమ్ము రెండేళ్ళ కాలంలో 1100 కోట్లు దాటడం కాగలదని, ఆ సొమ్ము రెండేళ్ళ తర్వాత ప్రభుత్వం తిరిగి ఎలా చెల్లించగలదని స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ పీలూమోడీ ప్రశ్నించారు.

పెద్ద కరెన్సీ నోట్లను రద్దుచేయాలని అధికార పక్షానికి చెందిన శ్రీ టి. సి. నాయక్

(మిగతా 3 వ పేజీలో)

రాజ్యసభనుంచి పలువురు ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

న్యూఢిల్లీ, ఆగస్టు 13— జటిలం ఇక్కడ జరిగిన యువజన కాంగ్రెసు ప్రదర్శనకు ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగించడం జరిగిందని ఆరోపిస్తూ, అందుకు నిరసనగా జనసంఘ్, సంస్థా కాంగ్రెసు లోకదళ్ పార్టీ, భారతీయ క్రాంతికారీ. డి.ఎం.కె. సభ్యులు నేడు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశారు

యువజన కాంగ్రెసు కార్యకర్తలు తమ తిరుగుబాటు ప్రయాణంలో పోలీసు దళాలను లూటీ చేసి గూండాయిజం ప్రదర్శించినందుకు కఠిన శిక్షలు వారు కోరారు

అయితే, యువజన కాంగ్రెసు కార్యకర్తలు టెక్నాలు లేకుండా పోలీసుల ప్రయాణానికి అనుమతించాలని ప్రభుత్వం ఏటి అదేశాలు యివ్వలేదని పార్టీ పై అని వ్యవహారాల మంత్రి శ్రీ ఓమ్ మెహతా చెప్పారు

ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన వెంటనే జనసంఘ్ సభ్యుడు శ్రీ జె. పి. మాథుర్, ఎస్ ఎస్.పి. సభ్యుడు శ్రీ జార్జ్ నారాయణ్ ఈ విషయం లేవనెత్తారు. న్యూఢిల్లీ చుట్టు. అ. గా. బల్వార్ చేసిన ఆరోపణ యువజన కాంగ్రెసు కార్యకర్తలు లూటీ చేశారని వారు ఆరోపించారు.

యువజన కాంగ్రెసు కార్యకర్తలు తమ తిరుగుబాటు ప్రయాణంలో పోలీసులను, పోలీసు అధికారులను అడ్డగించి ఇబ్బంది పెట్టారని శ్రీ మాథుర్ ఆరోపించారు.

బల్వార్ లూటీ సంఘటన, పోలీసు కాన్వాయ్‌ల న్యాయ విచారణ జరిపించాలని ఆయన అన్నారు.

టెక్నాలు వున్న ప్రయాణీకులను మొదటి తరగతి నుంచి కూడా నెట్టివేసి, బొంబాయి రోడ్లలో యువజన కాంగ్రెసు కార్యకర్తలు ఆ పనిని ఆక్రమించుకున్నారని శ్రీ రాజ్ నారాయణ్ పేర్కొన్నారు

రైల్వే సంత్రిత్వశాఖపై ఆరోపణలను శ్రీ ఓమ్ మెహతా ఖండించారు. యువజన కాంగ్రెసువారిని తీసుకువెళ్ళడానికి లారీలకు ఎక్కువగా పరిమితులు విధించడం జరిగిందనాన్నిమాత్రం ఆయన అంగీకరించారు.

దీనిపై నిరసనగా సభ్యులు వాకౌట్ చేశారు.

సెప్టెంబర్ లేదా అక్టోబర్ నాటికి కాశ్మీర్ సమస్యపై ఒప్పందం: షేక్ అబ్దుల్లా ఆశాభావం

శ్రీనగర్, ఆగస్టు 13— కాశ్మీర్ భవిష్యత్తుపై కేంద్ర ప్రభుత్వంతో సెప్టెంబర్ లేదా అక్టోబర్ నాటికి ఒక ఒప్పందం కుదరవచ్చునని తాను భావిస్తున్నట్టు షేక్ అబ్దుల్లా నేడిక్కడ చెప్పారు.

ఇమ్రూ, లద్దాఖ్ ప్రతినిధులు ప్రత్యేక పదవ్ముగిసిన సందర్భంలో విలేకరుల వారితో మాటాడుతూ ఆయన పై విధంగా చెప్పారు.

కాంగ్రెసు పార్టీ, తన అనుయాయులు కలసి మధ్యమ మంత్రివర్గం ఏర్పాటుచేసే అవకాశాలకులేదా రాష్ట్రంలో మధ్యంతరం ఎన్నికలు జరుగుతాయా అని విలేకరులు అడిగిన ప్రశ్నలకు షేక్ అబ్దుల్లా సమాధానం చెప్పలేదు.

అవి రాజకీయ సమస్యలని. వాటిని ఇంకా పరిశీలించలేదని ఆయన అన్నారు.

అయితే మధ్యమ మంత్రివర్గం ఏర్పాటుకు అవకాశాలు కలవని అబ్దుల్లా సూచనప్రాయంగా తెలియజేశారు.

ఇదివరకు యూ యన్‌లో కాశ్మీరుకు సంబంధించిన రాజకీయ అంశాల గురించి తన ప్రత్యేక ప్రతినిధి శ్రీ మిర్జా అఫ్జల్ బేగ్ చేసిన ప్రతిపాదనలు పరిశీలన ముగిసిందని ఆయన తెలియజేశారు

గ్రామీణ పోలీసు బిల్లులు కౌన్సిల్ ఆమోదం

హైదరాబాద్, ఆగస్టు 13— ఆంధ్రప్రదేశ్ గ్రామ పోలీసులు, పోలీసు వ్యవస్థ రేఖ భావ్రవేరణ : సవరణ చట్టం రెండింటినీ గవర్నర్ సభ ఆమోదించిన విధంగా నేడు శాసనమండలి కూడా ఆమోదించింది.

బిల్లులపై జరిగిన చర్చలలో శ్రీయుతులు ఎన్ ఎస్. రాజు, పైడి కృష్ణారావు, పి.పి. బలవంతరావు, కె ఎల్ నరసింహం, కె. సుబ్బారావు పాల్గొన్నారు.

"ఆంధ్రజ్యోతి"
స్వాతంత్ర్య దినోత్సవ సంచిక
ఆగస్టు 15 న తేదీన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా "ఆంధ్రజ్యోతి" 14 పేజీలకు తక్కువ కాకుండా వెలువడు తుంది.
వెల : 35 పైసలు



1974 ఆగస్టు 14 బుధవారం	1974 ఆగస్టు 15 గురువారం
శ్రీ ఆనంద నామ సంవత్సర శ్రావణ బహు ఏకాదశి: ఉ 10.24 మృగశిర: ఉ 6.20 అర్ధరాత్రి తె 5.04 వర్జ్యం: మ 2.17 లకు	శ్రీ ఆనంద నామ సంవత్సర శ్రావణ శు ద్వాదశి: ఉ 8.16 పునర్వసు: రా 8.30 వర్జ్యం: రా 4.17 నుంచి 5.47 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

పునః పరిశీలన

లోపం ఎక్కడ వున్నదో తెలియదు కాని, ప్రభుత్వం ఏది తలపెట్టినా విజయవంతంగా నెరవేరిన సందర్భాలు అరుదు. ఇందుకు సరికొత్త ఉదాహరణ గోధుమ నేకరణలో మరొకసారి వైఫల్యం.

అది 1972 సంవత్సరం అక్టోబరు నెల. అహమ్మదాబాద్‌లో జరిగిన ఎ.ఐ.సి.సి. సమావేశం గోధుమ టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సిఫారసు చేసింది. దీన్ని అనుసరించి 1973 ఏప్రిల్‌లో గోధుమ టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టింది.

ప్రభుత్వాలు నిర్వహించే చౌక దుకాణాలకు నెలకు పది లక్షల టన్నులకు పైగా సరకును విడుదల చేయాలి. ఈ మేరకు పంపిణీ వ్యవస్థను కొనసాగించడానికిగాను మొత్తం 81 లక్షల టన్నుల ఆహారధాన్యాలను నేకరించాలని లక్ష్యాన్ని నిర్ణయించారు.

కాని, వాస్తవంగా 1973–74 మార్కెటింగ్ సీజన్‌లో ప్రభుత్వం నేకరించగలిగింది 45 లక్షల టన్నుల పైచిలుకు మాత్రం. అంతకుముందు సంవత్సరంలో పంట తక్కువైనా, మామూలు పద్ధతులలో ఇంతకంటె ఎక్కువగానే–50 లక్షల టన్నుల మేరకు–నేకరించడం జరిగింది. ప్రభుత్వం టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకున్న తర్వాత అంతమాత్రం నేకరణ సయితం సాధ్యం కాలేదు. దానితో ఆ విధానానికి స్వస్తి జరిగింది.

కొత్త విధానం ప్రకారం గోధుమ వ్యాపారంలో ప్రయివేట్ వ్యాపారస్తులను ప్రభుత్వం తిరిగి అనుమతించింది. వ్యాపారస్తులు నేకరించిన దానిలో సరిగా సగం సరకును క్వింటాల్‌కు 105 రూపాయల చొప్పున లెవీగా ప్రభుత్వ సంస్థలకు అప్పగించాలని, మిగిలిన సరకును వారు స్వేచ్ఛావిపణిలో అమ్ముకోవచ్చునని ఉత్తర్వు చేసింది.

కాని, ఈ విధానం కూడా విఫలమైనట్టు ఇప్పుడు స్పష్టమైంది. ఈ ఏడాది పరిస్థితి నిరుటికంటె అధ్వాన్నంగా వున్నది. నిరుటు ఈ రోజుల నాటికి సుమారు 43 లక్షల టన్నులకు పైగా నేకరణ జరగగా, ఈ ఏడాది అది పదిహేడున్నర లక్షల టన్నులకు మించలేదు.

విజ్ఞానికి ప్రయివేట్ వ్యాపారస్తులు ఈ ఏడాది తాము లెవీ ప్రకారం 50 లేదా 60 లక్షల టన్నుల మేరకు గోధుమను నేకరించి ప్రభుత్వానికి అందజేయగలమని వాగ్దానం చేశారు. కాని, ఈ మాటను వారు నిలబెటుకోలేకపోయారని అందువల్ల నేకరణ విధానాన్ని పునఃపరిశీలించవలసి వుంటుందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం మొన్న లోకసభలో ప్రకటించారు నేకరణకు "ఇతర మార్గాలను" అనుసరించవలసి వుంటుందని స్టేట్ మంత్రి శ్రీ షిండే ప్రకటించారు.

ఆ ఇతర మార్గాలేమిటో వారు వెల్లడించలేదు. ప్రభుత్వమే టోకున గుత్తవ్యాపారం చేయాలన్న విధానం సూత్రరీత్యా సమర్థనీయమైనా ప్రభుత్వం దాని ఏజెన్సీలు అప్పటిలో తగు ఏర్పాట్లు చేసుకొనకుండా ఈ వ్యాపారంలోనికి దిగాయి. విఫలమైనాయి. నేకరణ ధరను చాలా స్వల్పంగా– క్వింటాల్‌కు 76 రూపాయలు మాత్రమే–నిర్ణయించడం కూడా ఈ వైఫల్యానికి తోడైంది. దీన్ని కాదని ఈ ఏడాదిలో వ్యాపారాన్ని ప్రయివేట్ రంగానికి అప్పగించినా, నేకరణ ధరను 105 రూపాయలకు పెంచినా అది కూడా విఫలమైంది.

ఇప్పుడు తిరిగి టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకొనడానికే–గతంలో జరిగిన లోపాలు తిరిగి జరగకుండా కట్టుదిట్టాలు చేసుకుని – ప్రభుత్వం నిర్ణయిస్తుందా? భారీఎత్తున విదేశాలనుంచి దిగుమతులను ప్రభుత్వం తలపెటుతున్నట్టు తెలియవస్తున్నది. దిగుమతి సరకును చేతిలో పెట్టుకుని, రైతులు దాచిన ధాన్యాన్ని బయట పెటించడానికి ప్రయత్నిస్తుందా? నేకరణ ధరను ఇంకా పెంచుతుందా? ఏమైనా ప్రభుత్వం ముందుగా ఈ రెండేళ్ళ వైఫల్యాల కారణాలను క్షుణ్ణంగా పరిశీలించి కొత్త చర్యలను తలపెట్టాలి.

రాష్ట్రపతి ఎన్నిక విధానంలో మార్పు ఆవశ్యకత

(నిన్నటి సంచిక తరువాయి)

రాష్ట్రపతి కేంద్రం ఎజెంటుగా వ్యవహరిస్తూ వుండడానికి ఆ పదవికి జరుగుతున్న ఎన్నికే తిరే కారణం.

రాజ్యాంగపు ప్రకారం ఈ పిందివ్యక్తితో ఎన్నికే ఎలెక్టోరల్ కాలేజీ రాష్ట్రపతిని ఎన్నుకుంటుంది: (ఎ) పార్లమెంటులోని ఉభయ సభలకు చెందిన ఎన్నికైన సభ్యులు. (బి) రాష్ట్రాలకు చెందిన అసెంబ్లీలలోని ఎన్నికైన సభ్యులు.

పింక్ బ్యాలెట్ బుల్ పద్ధతి ద్వారా నైష్పత్తిక ప్రాతినిధ్య విధానం ద్వారా రాష్ట్రపతి ఎన్నిక జరుగుతుంది. కాగా, రాష్ట్రపతిని అటు పార్లమెంటు కాని, రాష్ట్రాల అసెంబ్లీలు కాని కాకుండా పార్లమెంటు, అసెంబ్లీలకు చెందిన సభ్యుల ఎలక్టరల్ కాలేజీ ఎన్నుకుంటున్నది.

ఎన్నిక రహస్యపు బ్యాలట్ ద్వారా జరుగుతుంది. 1952 నాటి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల చట్టం ప్రకారం రహస్యపు బ్యాలట్ విధానాన్ని ఉల్లంఘించినా, ఎన్నికలలో అనుచితమైన పద్ధతులు జరిగినా అ ఎన్నిక చెల్లేదు.

అయితే, దురదృష్టవశాత్తు, ఈ నిబంధనలు అలా వున్నప్పటికి, రాష్ట్రపతి పదవికి ఇద్దరు అభ్యర్థుల మధ్య తీవ్రమైన పోటీ జరిగినప్పుడు అధికారులలో వున్న పార్టీ పక్షాన అభ్యర్థికే ఓటు చేయాలని "విప్" రీతిలో వస్తూ వచ్చింది కాగా, ఇది అనుచితమైన పద్ధతులకు దారి తీయగలదని నిబంధనకు వస్తుందా? రాదా? అన్న ప్రశ్న ఏర్పడుతున్నది.

"విప్" అంటే ఏమిటి? కొరడా అని అర్థం. దీన్ని పేజీలో వుపయోగిస్తారు. ఓటింగ్‌కు హాజరు కావలసిందిగా పార్లమెంటు సభ్యులకి పార్టీ అధికారి "విప్" అంటున్నారు. తన పార్టీ సభ్యులు ఓటింగ్‌కు విధిగా రప్పించే అధికారి కూడా "విప్" అంటున్నారు. పార్టీ తరపున ఓటు చేయడానికి ఆ పార్టీ ఓట్లన్నిందరి ఒక చోటకు చేర్చే వాడిని "విప్" అంటున్నారు. దీన్ని దిక్కరించే సభ్యుడు పార్టీ క్రమశిక్షణ తర్యకు గురవుతాడు. ఇందులో నిర్బంధం ధ్వనిస్తున్నది.

ఇప్పుడు మన దేశంలో వున్న పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో పార్లమెంటరీ కార్యక్రమ నిర్వహణకు "విప్" అవసరమౌతున్నది. ఆయా సమస్యలు పార్టీ సమావేశంలో తర్కిస్తారు కాబటి పార్టీ సమావేశంలో చేసిన నిర్ణయానికి అనుగుణంగా ఓటు చేయడం సభ్యుని విధి అవుతున్నది. ఆ నిర్ణయాన్ని తాను వ్యక్తిగతంగా ఆమోదించినా, ఆమోదించకపోయినా, దానికి అనుగుణంగా ఓటు చేయడం సభ్యుడిగా అతడి విధి అవుతున్నది.

కాగా పని కార్యక్రమాల నిర్వహణలోనే "విప్"ను జారీచేయడాన్ని వ్యతిరేకించేవారు కూడా

శ్రీ కోకా సుబ్బారావు

సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్

న్నారు. మరి రాష్ట్రపతి ఎన్నికలో "విప్"ను జారీ చేయడం అవసరం ఎందువల్లనంటే, రాష్ట్రపతి ఎన్నికలో ఎలక్టరల్ కాలేజీ పార్లమెంటు కాదు రాష్ట్ర శాసనసభలూ కాదు – కాకపోతే వాటిలో దేశంలోని సభ్యులందరూ ఆ ఎలక్టరల్ కాలేజీలో సభ్యత్వానికి అర్హత మాత్రమే ఈ సందర్భంలో ఓటింగ్ రహస్య బ్యాలట్ ద్వారా జరుగుతుంది కాబటి రాజనీతికు దీరితో సంబంధంలేదు కాబటి, సభ్యులు తమ యిష్టప్రకారం వ్యక్తికి ఓటు చేయడానికి హక్కు వుంటుంది విప్‌ను ఉల్లంఘించడం క్రమశిక్షణ తర్యకు దారి తీస్తుందన్న భయం గర్భకోశంగా వున్నది కాబటి, అది అప్పుడప్పుడు ఓటింగ్ హక్కుపై నిర్బంధమే అవుతుంది. క్రమశిక్షణతర్య అంటే సందర్భంలో దగరవుంది పార్టీ నుంచి తొలగింపు వరకు వుంటుంది

ఒక అధికారాన్ని పురస్కరించుకుని మరొక వ్యక్తికి అతని ఇష్టానికి వ్యతిరేకంగా చేయవనో, చేయరాదనో చెప్పడం నిర్బంధం అవుతుంది. కాగా, విప్ జారీచేయడం అనుచితమైన పద్ధతుల్లో ఓటర్లను ప్రయోగించడమే కాగలదు. ఫలానా వ్యక్తికి ఓటుచేయవలసిందిగా ఒక పార్టీ చీఫ్‌విప్ "విప్" జారీచేయడం చెల్లదని. ఎందువల్లనంటే, అది జాతీయ కార్యక్రమానికి సంబంధించిన వ్యవహారం కాదని ఒక వాదం వుంది. ఆ విప్‌ను ఉల్లంఘించినా అతని పై దర్యతీసుకోవడానికి వీలులేదని నిరసిస్తారు. ఈ విప్‌కు విలువ వున్నదా? లేదా? అన్నది సమస్య కాదు. అసలు అలాంటి విప్ జారీ చేయడంలోనే లేదా? అన్నది సమస్య. విప్‌ను దిక్కరించే సభ్యుడిపై క్రమశిక్షణ తర్య తీసుకోవడగలదన్న బెదిరింపుతో విప్‌ను జారీచేయడం ఒక సభ్యుని నిర్బంధించడమే కాగలదు. ఒక విప్ చెయ్యదగ్గదా? అన్నది సమస్య కాదు అసలు దాన్ని జారీ చేయడాన్నే నిర్బంధ తర్యగా పరిగణించవలసి వుంటుంది

రాష్ట్రపతి ఎన్నిక విధానం

ఇది అలా వుంటే, రాష్ట్రపతి ఎన్నికను ఇంతకంటె ఉన్నతమైన పద్ధతిలో జరపడానికి వీలులేదా? అన్న విషయాన్ని ఆలోచించాలి రాష్ట్రపతి పదవి కొన్నికాలం బట్టి ఒప్పందాల సాయి విధానాలను బట్టి ఈ పదవికి ఎన్నికల ప్రచారమే అక్కరలేదు. ఎందువల్లనంటే, ఆ పదవికోసం పోటీచేసే వ్యక్తులు అందరికీ తెలిసే వుంటారు. ఓటర్లకూడా విద్యావంతులు కాబట్టి వంతులు కాబట్టి. ఎవరికి వోటు చేయాలో వారికి బాగా తెలిసివుంటుంది. ఒక శాసనసభకు ఎన్నిక జరిగేటప్పుడు ప్రచారం చేసుకొనడానికి వుండే కారణాలు రాష్ట్రపతి ఎన్నికకు కలిగించవు. ప్రజాప్రతినిధులలో మాదిరి ఎలక్టరల్ కాలేజీ సభ్యులు. ఉన్నత వ్యక్తిత్వం వున్న వ్యక్తినే ఆ పదవికి ఎన్నుకుంటుంది. ఇతర విషయాలతో నిమిత్తం లేకుండా ఆయా అభ్యర్థుల ప్రతిభను బట్టి ఓటర్లు బహిరంగా ఓటు చేయాలని ఆశించడం సహజం

దురదృష్టవశాత్తు, రాష్ట్రపతి ఎన్నికలు జరిగినప్పుడు విప్‌లు జారీచేయడమే కాక, మంత్రులు, ఇతర నాయకుల తత్వస్థాయిలో ప్రచారం చేయడం జరుగుతున్నది 1969లో జరిగిన రాష్ట్రపతి ఎన్నిక ఒక పార్లమెంటు సభ్యుడు, లేదా శాసనసభ్యుని ఎన్నిక పద్ధతిలో జరిగింది.

రాజ్యాంగరీత్యా అత్యున్నతమైన ఈ పదవికి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో, ఆ పదవి హోదాకు తగినవిధిలో ఎన్నికలు జరిగేలవని ఆశిస్తాను. అలా ఎన్నికైన రాష్ట్రపతి రాజ్యాంగంతో పదవికి ప్రసాదించిన హుందాతనాన్ని, గౌరవాన్ని నంతరించుకొగలడు. అప్పుడే అతడు అధికారి మాత్రుడికి కాక, జాతికి ప్రతినిధి కాగలడు.

పుస్తకాలు

కథా సంపుటి

బంతిపువ్వు. పేరం అద్దం పెట్కొరిందిలే. పీఠికోక చిలుక. ప్రత్యక్ష దైవం. ఎర్రర్. నీవు. దాచా నన్ను ఎళ్ళి చేసుకోవూ సుశీల. పిచ్చిర్ల్లంటి పువ్వుగా పూచు. మీ సుఖమే మా సుఖం. గొరింత దీపం. సంధి విగ్రహం అనే కథలున్నాయి 137 పుటల ఈ సంపుటిలో.

ఎరికలంటే కి. పురాణం కథ చెప్పగల నైపుణ్యం వున్నది ఈ రచయితకు. శ్రీరుకు, ఆ పూలకు ఎంత దగ్గర పోలికలున్నాయో చూడు, అందుకే బాబోయ్ ప్రతి స్త్రీ పువ్వుల్ని పేమిస్తుంది (27 వ పుట". "మొగుడితో తగువు పెట్టుకున్న గయ్యాళిలా ఎంతకు తగ్గడం లేదు. జాన ముసుగు (51 వ పుట)". "గొరంత దీపమైనా కొండంత వెలుగిస్తుంది. కలాకపటం లేని పసిపాపలు ఒక్కొక్కరి పెద్దలకి కనువిప్పు కలిగిస్తారు. మల్లెపువ్వులాంటి మన విశ్వం హృదయాంతో (126 వ పుట)" ఇటువంటి ఉదాహరణలు చాలా ఉన్నవి ఈ సంపుటంలో. సహృదయులు చదివవలసిన సంపుటం ఇది

ఇంతి పువ్వు (కథలు) రచన: శ్రీ కుందా భాస్కరరావు. ప్రచురణ: నవోదయ పబ్లిషర్స్, విజయవాడ–2, వెల: రు. 4.00

—కళాధర్

జనవాక్యం

పాఠ్య గ్రంథాలలో మిశ్రమ భాష

ఆంధ్రజ్యోతి" దిన పత్రికలో 3–4–74న తేదీన శిష్ట వ్యావహారికంపై ప్రాసిన సంపాదకీయం వ్యాసంలో వ్యావహారిక గ్రాంథిక శైలులు రెండింటి కలగాపులగపు భాష వాడుకలోకి రాబోతని ఆశిస్తున్నాము —" అని పేర్కొన్నారు కాని దురదృష్టవశాత్తు అలాంటి మిశ్రమమైన ఎంత భాష పాఠ్య గ్రంథాలలో కానవస్తున్నది.

ఆ మధ్య తెలుగు అకాడెమి వారు ఇంటర్మీడియెట్ కోర్సులో విధిగా చదవవలసిన తెలుగు నాటకం, తెలుగు ఉపవాచకాలకు సంబంధించిన పోటీలను నిర్వహించారు. వాటి రచన "సరళ గ్రాంథికం"లో ఉండాలన్నారు. ఆ పోటీలలో ఒక నాటకం ఉత్తమమైందిగా ఎన్నికై అవార్డుకు అర్హమైంది. ఇంటర్మీడియెట్ వారికి పాఠ్య గ్రంథంగా నిర్ణయించబడింది. దీనిని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వారు ప్రచురించారు. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని యూనివర్సిటీల పరిధిలోకి చెందిన 70 వేలు పైచిలుకు విద్యార్థులు దీన్ని చదువుతారు. ఈ దృష్ట్యా కావ్యరచన సరళ గ్రాంథిక భాషలో నిర్మించిన గ్రంథకర్త పీఠికలో పేర్కొన్నారు. ప్రాతిపదిక భాషను వాడుతున్నట్లు పేర్కొనలేదు.

సరళ గ్రాంథిక నిర్వచనం ప్రస్తుతం విద్యా సంస్థలలో పాఠ్యాంశాలుగా వున్న ప్రాచీన కావ్యాలు ఒక రకమైన భాషలో వుంటాయి దీని నే కావ్యభాష లేక గ్రాంథిక భాష అంటారు. ఈ భాషను అసమగ్ర వ్యాకరణ లక్షణాలు అన్నాయి ఈ ప్రాచీన కావ్యాలను అధ్యాపకులు ఆధునిక భాషలో అంటే శిష్ట వ్యావహారికంలో వివరిస్తారు. విద్యార్థులు సమాధానాలు రాయవలసి వింది సరళ గ్రాంథిక భాషలో. సరళ గ్రాంథిక భాష వ్యవహారం ఇది అని తెలుసుకోడానికి ఏ ఆధారం కనపడదు. ఉదాహరణకు సరళ గ్రాంథికంలో కనపడుతు పాటించబడుతాయి. కొన్ని వ్యాకరణం లాంటివి సడలింపులు అంగీకరించవు. తెలుగు భాషా సమితివారు ప్రకటించిన పిట్టా పర్యాయము సంపుటాలు లాంటివి మిశ్రమ సరళగ్రాంథిక భాషాస్వరూపాన్ని కనుపించే గ్రంథాలు కనుపిస్తాయి. దీనికి ఎలాంటి వ్యాకరణ గ్రంథం లేదు. సరళ గ్రాంథికం పేరుతో వ్యావహారిక గ్రాంథిక శైలులు రెండు కలిసి "మిక్చర్" లేక ఆరకం భాషను విద్యార్థి నెత్తిపై పడ్డి, తెలుగు భాషా కనియాకంగా విద్యార్థులు వున్న అవిరుచిని, జడ్జాలను నిరసిస్తున్నారు.

ఇంటర్మీడియట్‌కు నిర్ణయించిన ఒక నాటకంలో 56 57 58 పుటలను ఆధారంగా తీసుకుని ఇందులోని సరళ గ్రాంథిక భాషా స్వరూపాన్ని ఎత్తిచూపి చెప్పదలు, తొలుకొని – అని వాక్యాల మధ్య జరిగిన సంభాషణ ఈ పుటలలో విషయం. ఈ సంభాషణ కూడా సరళ గ్రాంథికంలో వ్రాయబడింది. నాటకకర్త ఉద్దేశంగా వ్యావహారికంలో వ్రాయవచ్చు. "ఎవరిని వాయినాంతా రమ్మన్నావు" – లాంటి తొలుకొని వాక్యాలనుబట్టి అర్థమయినది కాదు. సంస్కృత వాక్యాలలో ఏక వచనాలకు ప్రాకృత భాష వుపయోగించారు. వేదం వేంకటరాయ శాస్త్రి లాంటివారు వ్యావహారిక భాష పేరుతో వాడుక భాషను వాడారు. అలాంటి విధాన మేదీ ఈ నాటకకర్త చేసినట్టు మాత్రం లేదు.

పేర్కొన్న పుటలలో "కండ్లు" – అనే పదం బాలు మారు ప్రయోగించబడింది. పై వాక్యాలలో "కన్నులు" – అని కూడా రకు పదాలలో ఉపయోగించారు. కండ్లు సరళగ్రాంథికంలో అంగీకార్యమా? అయితే, ఈ పదానికి వ్యాకరణ ప్రామాణ్యం ఏమిటి? పై పుటలలో "ఏమిటి" – అని మాట తొమ్మిదిమార్లు ప్రయోగించబడింది. అయితే "ఏమి" – అ. కూడా అంటారు. "ఏమిటి" – వ్యాకరణ సమ్మతి రూపమా? చెప్పుడు – అనే వాక్యం "ఏమి" – అంటారు. "ఎమి" కాని. "ఏమి – కాని వ్యాకరణ సమ్మతమైన రూపాలా? "అంటె", "తెల్సి", "ఇట్లా" – లాంటి ప్రయోగా లున్నాయి. వీటికి వ్యాకరణ ప్రామాణ్యం ఏమిటి?

ఈ విధంగా పరిశీలిస్తే ఈ నాటకమంతటా కలగాపులగపు భాష కనిపిస్తుంది. ఇలాంటి భాషను సమర్థించడానికి ఆ ప్రాంతం ఇలాంటి వ్యావహారికంగా వుంటే అంగీకరించవచ్చు. అలా లేదు. భాషా దృష్టితో పరిశీలిస్తే ఈ పుస్తకమంతటా "మిక్చర్" భాష కనిపిస్తోంది

ఇంటర్మీడియట్ బోర్డువారు ఇలాంటి మిశ్రమ భాషా గ్రంథాలను నిర్ణయించడం మాని శిష్ట వ్యావహారికంలో లభ్యమయ్యే "కథ్యాలు" లాంటి నాటకాలను నిర్ణయిస్తే విద్యార్థులకు తెలుగు అభివృద్ధి పెరుగుతుంది. తెలుగు అకాడెమి వారు ఇంటర్మీడియట్ డిగ్రీ తరగతులకు కాత్రియాంగాలకు సంబంధించిన పాఠ్య గ్రంథాలను శిష్ట వ్యావహారికంలో నిర్మిస్తున్నారు. మరి తెలుగు భాషా పాఠ్యాంశాలకు సంబంధించిన పాఠ్యాంశాలను "సరళ గ్రాంథికం" పేరుతో ప్రచురించారు. ఈ రెండు రకాల పద్ధతులను విద్యార్థులు నిర్వహించలేరు.

ఇ. లక్ష్మణరెడ్డి తెలుగు విభాగం అధిపతి, వి. కె. ఆర్. కాలేజి, గన్నవరం.

పుస్తకాలు

కథా సంపుటి

బంతిపువ్వు. పేరం అద్దం పెట్కొరిందిలే. పీఠికోక చిలుక. ప్రత్యక్ష దైవం. ఎర్రర్. నీవు. దాచా నన్ను ఎళ్ళి చేసుకోవూ సుశీల. పిచ్చిర్ల్లంటి పువ్వుగా పూచు. మీ సుఖమే మా సుఖం. గొరింత దీపం. సంధి విగ్రహం అనే కథలున్నాయి 137 పుటల ఈ సంపుటిలో.

ఎరికలంటే కి. పురాణం కథ చెప్పగల నైపుణ్యం వున్నది ఈ రచయితకు. శ్రీరుకు, ఆ పూలకు ఎంత దగ్గర పోలికలున్నాయో చూడు, అందుకే బాబోయ్ ప్రతి స్త్రీ పువ్వుల్ని పేమిస్తుంది (27 వ పుట". "మొగుడితో తగువు పెట్టుకున్న గయ్యాళిలా ఎంతకు తగ్గడం లేదు. జాన ముసుగు (51 వ పుట)". "గొరంత దీపమైనా కొండంత వెలుగిస్తుంది. కలాకపటం లేని పసిపాపలు ఒక్కొక్కరి పెద్దలకి కనువిప్పు కలిగిస్తారు. మల్లెపువ్వులాంటి మన విశ్వం హృదయాంతో (126 వ పుట)" ఇటువంటి ఉదాహరణలు చాలా ఉన్నవి ఈ సంపుటంలో. సహృదయులు చదివవలసిన సంపుటం ఇది

ఇంతి పువ్వు (కథలు) రచన: శ్రీ కుందా భాస్కరరావు. ప్రచురణ: నవోదయ పబ్లిషర్స్, విజయవాడ–2, వెల: రు. 4.00

—కళాధర్

గినీ–బిసావుకు సమితిలో సభ్యత్వం: భద్రతా సంఘం అంగీకారం

న్యూయార్క్, ఆగస్టు 13— ఆఫ్రికన్ రిపబ్లిక్ గినీ – బిసావూను ఐక్యరాజ్య సమితిలో సభ్యత్వం యివ్వాలని భద్రతా సమితి నిన్న సమావేశమై ఏకగ్రీవంగా సిఫారసు చేసింది.

గినీ – బిసావూకు స్వాతంత్ర్యం యిచ్చే విషయమై, ఆ దేశం, పోర్చుగీసుల మధ్య సంప్రతింపులు ప్రస్తుతం కొనసాగుతున్నవి.

ఈలోగా బ్రిటన్, ఇటలీ, డెన్మార్క్, నెదర్లాండ్స్ గినీబిసావూ గుర్తిస్తున్నట్లు ప్రకటించాయి

అమెరికా కూడా ఆ దేశానికి గుర్తింపు ఇస్తున్నట్లు వైట్‌హౌస్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఇప్పటివరకే 90 దేశాలు గినీబిసావూను గుర్తించాయి ఈ దేశాన్ని పోర్చుగీస్ గినీ అనికూడా అంటారు. పోర్చుగీస్ ఎంపైర్‌లో భాగమైన మొదటి మూడు ఆఫ్రికన్ దేశాలలో దీనికి మొదటగా స్వాతంత్ర్యం రావస్తున్నది

గినీబిసావూకు స్వాతంత్ర్యం రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా నిర్వహించవలసిన పోర్చుగీస్ విదేశాంగ మంత్రి మారియో సోరీ తెలియజేశారు.

ఐ పి ఎస్ వి. జోషి కొమ్మిది సభ్య దేశాలు కొత్త దేశానికి గుర్తిస్తున్నట్లు పారిస్‌లో ప్రెంచి విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

పట్టణ ప్రాంతాల అభివృద్ధి బిల్లు: అసెంబ్లీలో అసంపూర్తి చర్చ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 13— మునిసిపల్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ తులా సుబ్బరాయుడు ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి నిలుపుదల చట్టం శాసనసభ అసంపూర్తిగా చర్చ జరుగుతోంది.

హైదరాబాద్ నిజాంనవాబాద్, వరంగల్, విశాఖపట్టణం, విజయవాడ వంటి నగరాలలో "పట్టణాభివృద్ధి సదన"ను నెలకొల్పడానికి ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది.

శ్రీ వంకా సత్యనారాయణ తర్వాత ప్రసంగిస్తూ, విధి నిర్వహణకు అంకితమైనవారిని నియమించే తప్పు అధికారంలో వున్న వారు సంపదను అభివృద్ధిచేసుకునే ప్రమాదం వున్నదని అన్నారు.

ఉదాహరణకు విశాఖపట్టణంలో కొన్ని పరిశ్రమలు వెలకొల్పబడినప్పుడు గ్రహించిన ప్రభుత్వ భూమి ప్రజా కార్యక్రమాల చౌక ధరలకు అక్రమంగా భూములు కొని, తిరిగి ప్రభుత్వానికి అధిక ధరలకు విక్రయించారని, అయితే ఏ విధంగా సంపద పన్ను 50 లక్షలు వున్నదంటే, అయిన ఏ మేరకు భూములు కొని విక్రయించారో తెలుసుకున్నదని శ్రీ వంకా సత్యనారాయణ అన్నారు.

అన్ని నిబంధనలు సరిపోయినా పట్టణాలకు మునిసిపాలిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం లేదని శ్రీ వంకా సత్యనారాయణ చెప్పారు.

మంత్రి శ్రీ సుబ్బరాయుడు జోక్యం కల్పించుకొని త్వరలో పత్రికా గోదావరి జిల్లాలో ఏ జిల్లాకు ప్రభుత్వం మునిసిపాలిటీ ఏర్పాటు చేయమన్నదని చెప్పారు.

శ్రీ వంకా: మీ చేతకాదు. ఇదివరకు సంజీవరెడ్డిగారి నుంచి నేటివరకు ముఖ్యమంత్రులు చెయలేక పోయారు. ఆ పని మీకన్నా ముందు చాలమంది మంత్రులు ఇలాగే మాట్లాడారు. వాళ్ళంతా పోయారు

మంత్రి: మేము చేసితీరుతాము.

శ్రీ వంకా: వరే! అదీ చూస్తాలెండి

క్రమశిక్షణ సమితిని కొట్టాసరించాలని ఏర్పాటు చేసిన అధ్యక్షుడు అయితే కాలేదే! అగస్టు పదవ తేదీన కేంద్ర వాణిజ్య శాఖ ఉపమంత్రి శ్రీ ఎ.పి. జైన్ ప్రారంభోత్సవం చేసినట్టు త్రివార్ వార్త.

భుట్టో సభలో బాంబు పేలుడు సంఘటన

పాకిస్తాన్ రేడియో ఒప్పుకోలు

న్యూఢిల్లీ, ఆగస్టు 13— కరాచీ నెల్లూరులో జరుగుతున్న పాకిస్తాన్ ప్రాంతీయ పార్టీ సమావేశంలో జెట్టా ఉపన్యసిస్తుండగా పేలుడు సంఘటన జరిగిందని రేడియో పాకిస్తాన్ అంగీకరించింది

శ్రీ భుట్టో తమ పార్టీని సంబోధిస్తూ ప్రసంగించిన 17 నిమిషాలు ఎక్కడి ఎటు పంట అశాంతిపరులు సంఘటన జరగలేదని పోయిన వారం రేడియో పాకిస్తాన్ పేర్కొన్నది.

అయితే ఈ సంఘటనను ఆప్ఘనిస్తాన్‌తో ముడి పెట్టడానికి రేడియో ప్రయత్నించింది ఉగ్రవాదులకు గెరిల్లాలకు సంబంధించిందని కూడా ఆప్ఘనిస్తాన్ రేడియో పేర్కొంటోంది అని అది అభివర్ణించింది.

ఆఫ్ఘనిస్తాన్ హెచ్చరిక

కరాచీ, ఆగస్టు 13— ఉదయం ఆఫ్ఘనిస్తాన్‌లోని పాకిస్తాన్ హైకమిషనర్ వున్న అయిదుగురు సైనికాధికారులను తిరిగి రమ్మని ఆదేశించింది. పాకిస్తాన్ రేడియో కాబూల్ ప్రకటించింది. పాకిస్తాన్ తరపు తనిఖీదారులను ఇదేవిధంగా ఉద్దేశించే ప్రతికూల పరిణామాలు సంభవించగలవని రేడియో హెచ్చరించింది. కాబూల్‌లోని పాకిస్తాన్ దౌత్యాధికారికి ఆఫ్ఘన్ ప్రభుత్వం రెండవసారి ఈ సంఘటనపై వివరణ తెలియజేసింది.

భరత్‌పూర్‌లో కొల్చుల సంఘటన

న్యాయ విచారణకు రాజస్థాన్ ప్రభుత్వం నిర్ణయం

జైపూర్, ఆగస్టు 13— భరత్‌పూర్‌లో వ్యాగన్ ఫ్యాక్టరీ కార్మికులపై పోలీసులు కాల్పులు జరిపిన సంఘటనపై న్యాయవిచారణ జరిపించడానికి రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ హరిదేవ్‌జోషి నిన్న శాసనసభలో ప్రకటించారు.

కాల్పులలో ఇరువురు మరణించారని అయన చెప్పారు. (అయితే ఇన్స్పెక్టరు జనరల్ శ్రీ రాజేష్ సింగ్ కాల్పులలో మృతులు సంఖ్య మూడుగా పేర్కొని వున్నారు)

రాజ్యసభలో ప్రస్తావన

న్యూఢిల్లీ, ఆగస్టు 13 — భరత్‌పూర్ కాల్పుల సంఘటనను నిన్న రాజ్యసభలో సి. పి. ఎం. సభ్యుడు శ్రీ నిరేన్ ఘోష్, జనసంఘ్ సభ్యుడు శ్రీ జె. పి. మాథుర్ ప్రస్తావించారు.

వేతనాల నిర్వంధ పొదుపు ఆర్డినెన్సుకు జరిపిన తొలి కార్మికులు భరత్‌పూర్ వ్యాగన్ ఫ్యాక్టరీ వారని, ఆర్డినెన్సు ఎక్కడి అమలుజరిగితే, అక్కడల్లా తీవ్రపోరాటం జరుగుతుందని శ్రీ ఘోష్ హెచ్చరించారు.

ఇండియా ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖ మాజీ డైరెక్టర్ శ్రీ ఎల్. జి. సెల్వం పదవీచ్యుతుడు కమిషన్ ఏర్పాటు చేయాలని సూచించినట్టు సుప్రభాత వార్త.

పట్టణ ప్రాంతాల అభివృద్ధి బిల్లు: అసెంబ్లీలో అసంపూర్తి చర్చ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 13— మునిసిపల్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ తులా సుబ్బరాయుడు ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి నిలుపుదల చట్టం శాసనసభలో అసంపూర్తిగా చర్చ జరుగుతోంది.

హైదరాబాద్ నిజాంనవాబాద్, వరంగల్, విశాఖపట్టణం, విజయవాడ వంటి నగరాలలో "పట్టణాభివృద్ధి సదన"ను నెలకొల్పడానికి ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది.

శ్రీ వంకా సత్యనారాయణ తర్వాత ప్రసంగిస్తూ, విధి నిర్వహణకు అంకితమైనవారిని నియమించే తప్పు అధికారంలో వున్న వారు సంపదను అభివృద్ధిచేసుకునే ప్రమాదం వున్నదని అన్నారు.

ఉదాహరణకు విశాఖపట్టణంలో కొన్ని పరిశ్రమలు వెలకొల్పబడినప్పుడు గ్రహించిన ప్రభుత్వ భూమి ప్రజా కార్యక్రమాల చౌక ధరలకు అక్రమంగా భూములు కొని, తిరిగి ప్రభుత్వానికి అధిక ధరలకు విక్రయించారని, అయితే ఏ విధంగా సంపద పన్ను 50 లక్షలు వున్నదంటే, అయిన ఏ మే

సి. పి. ఐ. నాయకుని హత్య కేసు

12 మందికి యావజ్జీవ శిక్ష

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఆగస్టు 13— కృష్ణా జిల్లా సి. పి. ఐ. కార్యదర్శి శ్రీ మాలెంపాటి రామకృష్ణారావు హత్యకేసులో 12 మంది ముద్దాయిలకు యావజ్జీవ కారాగార శిక్ష విధించారు.

గత ఏడాది సెప్టెంబరు తొమ్మిదవ తేదీన దివి తాలూకా ఉప్పుగడ్డపాడు మరియు రోడ్లో శ్రీ రామకృష్ణారావును కిరాతకులు బరిసెలతో పొడిచి హత్యచేసిన సందర్భంలో, కృష్ణాజిల్లా సెషన్స్ జడ్జి మహబూబ్ అలీహుసేన్ ఈరోజు తీర్పు చెప్పారు.

ఈ హత్యకేసులో ముద్దాయిలైన శ్రీయుతులు ఎం. వెంకటేశ్వరరావు, ఎం. శ్రీనివాసరావు, జవ్వాడి నరసింహరావు, వెంకటేశ్వరరావు, రామయ్య, చంద్రశేఖరరావు, దేవరకొండ రామకృష్ణప్రసాద్, కొత్తపాటి రామారావు, ఎం. ఎర్రయ్య, మాతంగి ఆదిశేషు, పి. కాంతయ్య, ఎం. నరసయ్య అనే 12 మందికి కారాగార శిక్షతోపాటు 149వ సెక్షన్ క్రింద యావజ్జీవం జైలుశిక్ష విధించారు.

ముద్దాయిల తరపున ఆదుకోడు. ప్రాసిక్యూషన్ తరపున 24 మంది సాక్షులను విచారించారు.

ముద్దాయిల తరపున శ్రీ పి. లింగయ్య చౌదరి, శ్రీ అప్పిమిరి సుబ్బారావు, శ్రీ ఎం. ముకుందరావు, ప్రాసిక్యూషన్ తరపున జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఎం. లక్ష్మీపతి వాదించారు.

ఈ కేసు తీర్పు వినేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో కోర్టుకు వచ్చారు.

ఇంటర్ తప్పిన విద్యార్థులకు గ్రేస్ మార్కులు

ముఖ్యమంత్రితో చర్చకు విద్యా శాఖ మంత్రి హామీ

హైదరాబాద్, ఆగస్టు 12— ఇంటర్మీడియట్ పరీక్షలలో తప్పిన విద్యార్థులకు గ్రేస్ మార్కులు కలిపే విషయం ముఖ్యమంత్రితో సంప్రదించగలనని విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు నేడు తనను కలవబోతున్న ప్రతినిధివర్గానికి హామీ ఇచ్చారు.

ప్రతినిధివర్గానికి తెలంగాణా విద్యార్థి యువజన సంఘం అధ్యక్షుడు శ్రీ తుంద్ర కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. ఆర్. అశోక్ కుమార్, నగర కార్యదర్శి శ్రీ పి. ప్రియానంద్ నాయకత్వం వహించారు.

బుల్సారా స్టేషన్‌లో అల్లర్లు: పోలీసు కాల్పులలో ఒకని మృతి

బొంబాయి, ఆగస్టు 12— దక్షిణ గుజరాత్‌లోని బుల్సారా స్టేషన్‌లో యూత్ కాంగ్రెసు నిర్వహించిన ప్రయాణీకులపై పోలీసులు జరిపిన కాల్పులలో ఒకడు మరణించాడు.

మహాత్మా యువజన కాంగ్రెసు కార్యకర్తలు రిజర్వేషన్‌లో దుకాణాలను లూటీ చేయగా పోలీసులు కాల్పులు జరిపారు.

అమెరికా విదేశాంగ విధానం

(1వ పేజీ తరువాయి)

తన ప్రభుత్వం అలా కనుగొంగా, చట్టవిరుద్ధంగా వాటర్‌గేట్ వంటి కార్యలను దిగదిడి, దొంగతనాలను ప్రోత్సహించదని అన్నారు. వ్యక్తిగత రహస్యాలను కాపాడగలమని అన్నాడు.

తాను ఉత్తమ ప్రెసిడెంట్‌గా వుండాలని కోరుకొంటున్నారని, అందుకు అందరి సహకారాన్ని అర్థిస్తున్నానని అన్నారు.

తాను లింకన్ వంటి గొప్పవాడు కాదని అన్నారు.

శాంతి సాధనకు దోహదకరమైన సైనిక బలాన్ని పెంపొందించుకుంటామని అన్నారు.

అమెరికాకు ఈ తరుణంలో కావలసింది మాటలు కాదు చేతలని, అందరు తమ సహకారాన్ని యివ్వాలని అన్నారు.

అలిన దేశాలు

అలీనదేశాల పట్ల "మానవత దక్పథం" పాటించడం అమెరికా అంతిమయిందని అన్నారు.

పశ్చిమాసియాలో సంప్రదింపుల ద్వారా సమగ్ర శాంతి స్థాపన అత్యంగావుందని అన్నాడు.

అణు హైడ్రోజన్ బాంబులున్న ఈ దశలో రష్యాతో శాంతియుతంగా పని చేయడం మినహా మరొక మార్గంలేదని అన్నారు. కడచిన మూడేళ్ళనుండి అమలవుతున్న వైఖరిని తాను కూడా కొనసాగించగలనని అన్నారు.

ప్రెసిడెంట్ ఫోర్డ్ ఉభయ సభల సంయుక్త సమావేశంలో చేసిన ప్రసంగాన్ని ప్రశంసిస్తూ మాజీ ప్రెసిడెంట్ నిక్సన్ టెలిగ్రామ్ పంపారు.

రాష్ట్రపతి ఎన్నికలో కాంగ్రెసు ఓటర్లకు విప్?

అస్సాంలో ఆకలిచావులు

న్యూఢిల్లీ, ఆగస్టు 12— రాష్ట్రపతి ఎన్నికలో శ్రీ ఫఖ్రుద్దీన్ ఆలీ అహమ్మద్‌కు ఓటు చేయవలసిందిగా పార్టీ ఎం. పి. లకు, ఎం. ఎల్. ఎలకు కాంగ్రెసు పార్టీ విప్ జారీచేసిందీ లేదీ తెలియజేయాలని కాంగ్రెసు ఎం. పి. శ్రీ ఎస్. ఎన్. మిశ్రా కోరాడు.

శ్రీ అహమ్మద్‌కు ఓటు చేయవలసిందిగా కోరుతూ ఓటర్లకు కాంగ్రెసు అధ్యక్షుడు వ్రాసిన లేఖ తనకు ఆశ్చర్యం కలిగించిందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నాడు.

విప్ జారీచేయని సందర్భాలలో శ్రీమతి ఇందిరా గాంధీ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చెప్పిన తర్వాత కాంగ్రెసు అధ్యక్షుడు ఈ లేఖ వ్రాయడం ఆశ్చర్యంగా వున్నదని ఆయన అన్నారు.

కొన్ని స్వార్థపర వర్గాలవారు కాంగ్రెసు ఒకర్నందరికీ విప్ జారీచేసినట్లు అబద్ధపు ప్రచారం చేస్తున్నవని శ్రీ మిశ్రా చెప్పారు.

ఈ విషయంలో ప్రధాని, కాంగ్రెసు అధ్యక్షులు నిర్వహించిన వ్యవస్థిత ప్రకటన చేయాలని శ్రీ మిశ్రా కోరారు.

రాష్ట్రపతి ఎన్నికలో పాల్గొనరాదని ముస్లింలీగ్ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 12— రాష్ట్రపతి ఎన్నికలో పాల్గొనరాదని ఇండియన్ ముస్లింలీగ్ నిర్ణయించింది.

ముస్లింలీగ్ అధ్యక్షుడు శ్రీ సులేమాన్ సయీద్ ఒక ప్రకటనలోగాని పార్టీ జాతీయ కార్యవర్గం అభిప్రాయాలను తెలుసుకుని కేంద్ర పార్లమెంటరీ పార్టీ సభ్యులతో చర్చలు జరిపినతర్వాత ఈ మేరకు నిర్ణయం గైకొన్నట్లు తెలియజేశారు.

కాంగ్రెసు, ప్రతిపక్షం అభ్యర్థులపట్ల ముస్లింలీగుకు వ్యక్తిగతంగా ఎట్టి వ్యతిరేకత లేదని ఆయన అన్నారు.

ఉపరాష్ట్రపతి పదవికి ముఖాముఖి పోటీ

న్యూఢిల్లీ, ఆగస్టు 12— ఆగస్టు 27వ తేదీన జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ డి. డి. జెపి, ప్రతిపక్షం అభ్యర్థి శ్రీ ఎన్. ఇ. హోరోలంకర్ మధ్య ముఖాముఖి పోటీ జరుగుతుంది.

మిగతా అయిదుగురు అభ్యర్థుల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ ఆఫీసర్ తోసిపుచ్చారు. ఆ అయిదుగురు అభ్యర్థులకు ప్రతిపాదకులుగానీ, బలపరిచినవారుగానీ లేరు.

ఉపరాష్ట్రపతిని పార్లమెంట్ ఉభయ సభలు ఎన్నుకొనవలసివుంటుంది.

సైయిన్‌లెస్ స్టీల్ పరిశ్రమలు

అసెంబ్లీలో మంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 13— సైయిన్‌లెస్ స్టీల్‌కోసం దొంగ రిజర్వేషన్లను పోత్సహించేవారిపై కఠిన చర్యలు గైకొనగలమని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ పి. జనార్దన్ రెడ్డి నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

అసెంబ్లీ ప్రశ్నలకు మంత్రి సమాధానం చెబుతూ దొంగ రిజర్వేషన్లను యత్నించినవారిపై ప్రాసిక్యూషన్ చర్యగైకొనగలమని అన్నారు.

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ రాష్ట్రంలో సైయిన్‌లెస్ స్టీల్ యూనిట్లు నెలకొల్పడం కోసం దరఖాస్తులు 2147 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 1810 రిజిస్టర్ చేయడం జరిగిందని 200 దరఖాస్తులను వెనక్కి తిరిగి పంపాల్సి వచ్చిందని, 137 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని అన్నారు.

విమాన ప్రమాదంలో 48 మంది దుర్మరణం

నియామీ (నైజీరియా), ఆగస్టు 12— నైజీరియా రాజధాని లాగోస్‌లో నిన్నరాత్రి జరిగిన ఒక విమాన ప్రమాదంలో 48 మంది మరణించారు. ఇదే విమానంలో వెళుతున్న మరి 14 మంది సురక్షితంగా బయటపడ్డారు.

ముడిపెట్రోల్ దిగుమతికి 1120 కోట్ల కేటాయింపు

లోకసభలో మంత్రి శ్రీ బారువా వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 13— ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 131 లక్షల టన్నుల ముడి పెట్రోలును, 30 లక్షల పెట్రోలియం ఉత్పత్తులను దిగుమతి చేసుకొనడానికి ప్రభుత్వం 1120 కోట్ల రూపాయలు కేటాయించినట్లు పెట్రోలియమ్ కెమికల్స్ శాఖ మంత్రి శ్రీ టి. కె. బరువా నేడు లోకసభలో చెప్పారు.

పెట్రోల్ దిగుమతులకు ఇండియా సహాయక దేశాల నుండి సహాయం లభించలేదని ఆయన అన్నారు.

1973-74 లో 140.7 లక్షల టన్నుల ముడి పెట్రోల్ దిగుమతికి 34.1 లక్షల టన్నుల పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతికి 571.25 కోట్ల రూపాయల మేరకు విదేశ మారక ద్రవ్యం కేటాయించినట్లు ఆయన చెప్పారు.

1971 మార్చి 31వ తేదీనాటికి ఇండియాలో పనిచేస్తున్న మన అనుబంధ సంస్థలు మొత్తం 217 కోట్ల రూపాయల బాటా పెట్టుబడితో విదేశాలకు 170.78 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టినట్లు వ్యాయశాఖ ఉపమంత్రి శ్రీ విద్యవతీదేవి ఎల్లడించారు.

సముద్ర ప్రాంతాలలో పెట్రోల్ వెలికితీసే పనులకు కంట్రాక్టు ఇచ్చే విషయమై ప్రభుత్వం ప్రయత్నిస్తోందని జరుపుతున్నట్లు పెట్రోలియమ్, కెమికల్స్ శాఖ స్టేట్ మంత్రి ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ చెప్పారు.

రాష్ట్రంలో స్వాతంత్ర్య దినోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 13— ఆగస్టు 15 వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లో ఈ కింది విధంగా స్వాతంత్ర్య దినోత్సవాలు జరుగుతాయి.

రాష్ట్ర రాజధానిలో నికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఆ రోజు ఉదయం తొమ్మిది గంటలకు ముఖ్యమంత్రి ఇంటర్ పరీక్షను గార్డు వందనం స్వీకరించే గౌరవవందనాన్ని స్వీకరిస్తారు.

జిల్లా ప్రధాన కేంద్రాలలో (హైదరాబాద్ మినహా) ఆ రోజు ఉదయం తొమ్మిది గంటలకు జిల్లా కలెక్టరు జాతీయ పతాకాలను ఆవిష్కరించి, పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరిస్తారు. తదుపరి క్లుప్తంగా ప్రసంగాలు చేస్తారు.

గ్రామీణ ప్రాంతాలలో: పాఠశాల విద్యార్థులు జాతీయగీతాలు ఆలపిస్తూ వీధులలో ఊరేగింపులు జరిపి, పాఠశాల, పంచాయతీ ఆఫీసుల వద్ద పతాకావిష్కరణ చేస్తారు. పంచాయతీ అధ్యక్షులు జాతీయపతాకాన్ని ఎగురవేస్తారు.

రాష్ట్రపతి స్వాతంత్ర్య దినోత్సవ సందేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 13— స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి సంతోషాన్ని, ఆశావాణి అన్ని కేంద్రాలనుంచి రేపు రాత్రి 8.15 గంటలకు ప్రసారం చేస్తారు.

సందేశం ఇంగ్లీషులో వుంటుంది. దాని తెలుగు దాని హిందీ అనువాదాన్ని కూడా ప్రసారం చేస్తారు. ప్రాంతీయ కేంద్రాల నుంచి ఆయా ప్రాంతీయ భాషలలో రాష్ట్రపతి సందేశం అనువాదాలను కూడా ప్రసారం చేస్తారు.

రాష్ట్ర ఖాదీబోర్డు వ్యవహారాలు

శాసనమండలిలో పలువురి విమర్శ

హైదరాబాద్, ఆగస్టు 12— ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు వ్యవహారాలు పంచాయితీకరించాలేవని కాంగ్రెసు, ప్రతిపక్ష సభ్యులు ఏకగ్రీవంగా చేసిన విమర్శతో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ జనార్దన్ రెడ్డి నేడు శాసనమండలిలో ఏకీభవించారు.

ఈ బోర్డు ఏర్పాటయినప్పటినుంచి ఇంతవరకు ఇచ్చిన ఋణాలు ఎంతవరకు వసూలయినవి, ఎవరెవరికి ఋణాలు ఇచ్చినది మొదలైన అంశాలు కూలంకషంగా తెలియకపోవడం వల్లనిస్తున్నారని, ఆ బోర్డును రద్దు చేసేందుకైనా ఈ వివరాల అవసరం వుందని మంత్రి అన్నారు.

రెవిన్యూ తప్పుకింద, ఇతరాయిలు వసూలు చేయవలసిందిగా కలెక్టరును, జిల్లా పరిషత్తులను, పంచాయతీ సమితులను ఆదేశించడం జరిగిందని, వసూలుకు వారు ప్రయత్నం చేస్తున్నారని, కాని అనుకోదగిన స్థాయిలో వసూలు అవుతుందనే నమ్మకం లేదని శ్రీ జనార్దన్ రెడ్డి అన్నారు.

ఖాదీబోర్డు వ్యవహారాలపై న్యాయపుకు హౌస్ కమిటీ వేయాలని పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పీరిమాదనేని వెంకటనారాయణ చేసిన సూచనను మంత్రి తిరస్కరించారు.

ఖాదీబోర్డు అక్రమపక్షపాతం, లంచగొండితనంతో నిండిపోయిందని కాంగ్రెస్, ప్రతిపక్షసభ్యులు విమర్శించారు.

ఖాదీబోర్డు ఉద్యోగులకు త్వరలో వేతనాలు పెంచడం జరుగుతుందని శ్రీ జనార్దన్ రెడ్డి ప్రకటించారు. దీనివల్ల సంవత్సరానికి రెండు లక్షల రూపాయలు అదనంగా ఖర్చవుతుందని, ప్రస్తుతం ప్రభుత్వం వేతనాలు కిందనే సాలీనా ఎనిమిది లక్షలు చెల్లిస్తున్నదని ఆయన తెలిపారు.

ప్రభుత్వోద్యోగుల మూలవేతనంతో సరిసమానంగాను. కరవుభత్యంతో కాస్త తక్కువగా వీరి వేతనాలు వుంటాయని మంత్రి అన్నారు.

తెలుగు టైప్ రైటర్ డిజైన్ కేసు

హైకోర్టు ఉత్తర్వుపై సుప్రీంకోర్టు స్టే

న్యూఢిల్లీ, ఆగస్టు 12— ఒక ప్రైవేటు కంపెనీ తయారు చేసిన తెలుగు టైప్ రైటర్ డిజైన్‌ను రాష్ట్ర ప్రభుత్వం కాపీ చేసిందన్న కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పు అమలుపై సుప్రీంకోర్టు నేడు స్టే ఉత్తర్వు జారీచేసింది.

ఆ ప్రైవేటు కంపెనీకి 23 లక్షల నష్టపరిహారం చెల్లించే సమస్య పరిష్కారానికి హైకోర్టు తీర్పు సమర్థించింది ఒక మధ్యవర్తిని నియమించాడు. దానిపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకున్న పిటిషన్‌ను సుప్రీంకోర్టు స్వీకరిస్తూ, హైకోర్టు తీర్పుపై కార్యాచరణ స్టే ఇచ్చింది.

1950 లో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని తెలుగు టైప్ రైటర్లు కొనాలని నిర్ణయించింది. అయితే ఏ డిజైన్ ప్రభుత్వానికి సంతృప్తికరంగా నచ్చలేదు. 1963 లో ప్రభుత్వం స్టాండర్డ్ కి బోర్డును సిఫారసు చేయడానికి కమిటీ నియమించింది. ఆ తర్వాత ఒక డిజైన్ ఆమోదించింది.

1965 లో ఆ ప్రైవేటు కంపెనీ, రాష్ట్ర ప్రభుత్వం తన టైప్ రైటర్లను కాపీ చేసిందని ఆరోపిస్తూ హైకోర్టులో రిట్ వేసింది. హైకోర్టు ఆ ప్రైవేటు కంపెనీకి అనుకూలంగా తీర్పు చెప్పింది.

భవనం కూలి ఏడుగురి మృతి

అమరావతిలో దుర్ఘటన

అమరావతి, ఆగస్టు 12— నేటి ఉదయం ఇక్కడ కొత్తగా నిర్మించిన రెండంతస్తుల భవనం కూలి అయిదుగురు అక్కడికక్కడే మరణించగా, ఇద్దరు ఆస్పత్రిలో మరణించారు.

ఈ భవనం కూలినప్పుడు అందులో 12 మంది నిద్రిస్తున్నారట. అమరావతిలో గత రాత్రి భారీ వర్షం పడింది.

స్వర్ణసింగ్ లేఖకు పాకిస్తాన్ సమాధానం:

ఢిల్లీకి అందినట్టు అభిజ్ఞవర్గాల వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 12— కరాచీ, ఇస్లామాబాద్ కమ్యూనికేషన్లు, రవాణా సౌకర్యాల పునరుద్ధరణ సమస్య గురించి రెండుదేశాల మధ్య చర్చలు ప్రారంభించాలని కోరుతూ ఇండియా వ్రాసిన లేఖకు పాకిస్తాన్ సమాధానం పంపినట్లు పై దిక్కుడ అభిజ్ఞవర్గాలవారు ధ్రువపరిచారు.

భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ ఆగస్టు రెండవతేదీన పాకిస్తాన్ విదేశాంగ శాఖ స్టేట్ మంత్రి ఆజీజ్ అహమ్మద్‌కు వ్రాసిన లేఖకు సమాధానం గతరాత్రి "మామూలు మార్గాల" ద్వారా అందినట్టు ఆ వర్గాలవారు చెప్పారు.

ఆ లేఖ శ్రీ స్వర్ణసింగ్ పేర వచ్చిందని, అయితే రాజధానిలో లేనందువల్ల ఆ లేఖలోని అంశాలను వెల్లడించలేకపోయామని అభిజ్ఞవర్గాలవారు చెప్పారు. శ్రీ స్వర్ణసింగ్ అగ్నియాసియాలో పర్యటన ముగించుకొని రేపురాత్రి తిరిగివస్తున్నారు.

శ్రీ స్వర్ణసింగ్ కాకా వర్తమానంపై పాకిస్తాన్‌కు కొన్ని "మినహాయింపులు" వున్నప్పటికీ న్యూఢిల్లీతో మామూలు సంబంధాలు నెలకొల్పుకొనడంలో జాప్యం జరగరాదని ఇస్లామాబాద్ భావిస్తున్నట్టు పాకిస్తాన్ రేడియో పేర్కొన్నది.

జూన్ 10 వ తేదిన పిలిచి పోయిన ఈ చర్చలు వచ్చే నెలలో ఇస్లామాబాద్‌లో జరగవచ్చునని ఆ రేడియో మాదిన ప్రాయంగా తెలియజేసింది. అయితే ఆజీజ్ అహమ్మద్ లేఖలోని అంశాలను ఆ రేడియో వెల్లడించలేదు.

రాజ్యసభలో ఆగస్టు ఒకటవ తేదీన తాను చేసిన ప్రసంగం మంచి కొన్ని భాగాలను శ్రీ స్వర్ణసింగ్ తన కాకా వర్తమానంలో ఉటంకించారు.

కడచిన కాలంలో భారత విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్ వ్రాసిన లేఖకు పాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఆగా షాహి ఇంతవరకు సమాధానం పంపలేదని కూడా ఆ వర్గాల వారు చెప్పారు.

పాకిస్తాన్ రేడియో, పత్రికలు ఇండియా వ్యతిరేక ప్రచారానికి వెంటనే స్వస్తి చెప్పాలని పాకిస్తాన్‌ను శ్రీ కేవల్ సింగ్ కోరారు.

ప్రధాన నగరాలలో రాబడి పన్ను శాఖ అధికారుల దాడులు

పెద్ద ఎత్తున నగదు, బంగారు ఆభరణాల స్వాధీనం

న్యూఢిల్లీ, ఆగస్టు 12— ఒక మాజీ బొగ్గుగని యజమానికి ఢిల్లీ, ధన్‌బాద్‌లలోగల ఇళ్ళపై ఆదాయంపన్ను శాఖ అధికారులు గతవారం ఒకేసారి దాడులు జరిపి 30 లక్షల విలువైన నగదు, నగలు ఫిక్స్‌డ్ డిపాజిట్ రసీదులు కనుగొన్నట్టు ఇక్కడి అధికారవర్గాలు తెలిపాయి.

ఈ దాడులలో అరెస్టు జరగలేదు. వస్తువులు, ఇళ్ళలోను వూళ్ళమందిరంలో దేవతా విగ్రహాల ఎదుటగల భూగృహ సొరంగులలో దొరకడం విశేషం.

మద్రాసులో ఐదులక్షల గుప్త ధనం పట్టివేత

మద్రాసు, ఆగస్టు 12— మద్రాసులో పాత ఆటోమొబైల్ నామాన్లు అమ్మే వ్యాపారి ఇంటిపై దాడి జరిపి ఐదులక్షల విలువైన గుప్తధనాన్ని స్వాధీనం చేసుకున్నారు. పదిమంది అధికారులు కలసి తనిఖీ పూర్తయింది.

ఈ మొత్తం సొమ్ము వివిధ బ్యాంకులలో దొంగపేర్లతో వడ్డీకు లాకర్లలో పెట్టి వుంది.

బొంబాయిలో ఏడువేల గ్రాముల బంగారంస్వాధీనం

బొంబాయి, ఆగస్టు 12— బంగారం కంట్రోల్ అధికారులు నేడు దక్షిణ బొంబాయిలోని కొలాబాలోగల ఒక కంపెనీపై దాడిజరిపి 1,28,000 విలువైన ఏడువేల గ్రాముల బంగారం స్వాధీనపర్చుకున్నారు.

ప్రతి తాలూకా కేంద్రంలో ఒక జూనియర్ కళాశాల

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 12— అందుబాటు ప్రణాళిక కాలంలో ప్రతి తాలూకా కేంద్రంలోను ఒక జూనియర్ కళాశాల నెలకొల్పాలన్న ఆలోచన ప్రభుత్వానికి కలదని, ఒక్కొక్క కాలేజి స్థాపనకు ప్రభుత్వానికి 110 వేల రూపాయల మేరకు వ్యయం కాగలదని విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు నేడు శాసనమండలిలో చెప్పారు.

ఈ సంవత్సరం కొత్తగా అయిదు తాలూకాలలో అయిదు కళాశాలలను ఏర్పాటు చేయడానికి నిర్ణయించినట్టు మంత్రి తెలియజేశారు.

మునిసిపాలిటీల అధీనంలోగల విద్యా సంస్థలను ఒక పథకం ప్రకారం అందుబాటు ప్రణాళిక కాలంలో ప్రభుత్వం చేపట్టనుందని శ్రీ ప్రతాప్ కోటయ్య అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు.

రాష్ట్రంలోని ప్రయివేటు కళాశాలలకు గ్రాంట్లు ఇచ్చేందుకు చేసిన బాగ్దాదాన్ని నెరవేర్చడానికి 61 లక్షల రూపాయలు అవసరమని శ్రీ కుందూరి రంగారావు అడిగిన ప్రశ్నకు విద్యామంత్రి బదులు చెప్పారు.

అదేవిధంగా మున్సిపాలిటీల అధీనంలో వున్న విద్యాసంస్థ అన్నింటికి నూటికి నూరుశాతం గ్రాంటులు ఇచ్చేందుకు సూత్రప్రాయంగా అంగీకరించామని, అందుకు కోటి 70 లక్షల రూపాయలు అవసరం కాగలదని శ్రీ పి. వి. కృష్ణారావు ప్రశ్నకు మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు బదులు చెప్పారు.

ప్రయివేటు కళాశాలలకు గ్రాంట్లు ఇస్తే బాగుంటుందా లేక గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఇస్తే బాగుంటుందా? అని పరిశీలించడానికి ఒక కమిటీని నియమించనున్నామని, దాని సిఫారసులపై నిర్ణయం తీసుకోనగలమని మంత్రి తెలియజేశారు.

విద్యుత్ సంస్థ ఉద్యోగుల స్కేల్స్ సవరణ

కమిటీ నియామకం: మంత్రి వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 12— రాష్ట్ర విద్యుత్ సంస్థ ఉద్యోగుల వేతనాల స్కేల్స్, కరవుభత్యం, ఏటి కాంపెన్సేటరీ అలవెన్సు సవరణకు ఒక కమిటీని నియమించినట్టు విద్యుత్ శక్తి శాఖ మంత్రి శ్రీ డి. రాజారామ్ నేడు శాసనమండలిలో చెప్పారు.

పాంకేతిక, పాంకేతికేతర సిబ్బంది మధ్య విద్యుత్ శక్తి సంస్థ వివక్ష ప్రదర్శిస్తున్నదని పేర్కొంటూ 341 వ నిబంధన క్రింద జనసంఘ సభ్యుడు శ్రీ ఎల్. ఎన్. రాజా ప్రతిపాదించిన తీర్మానంపై మంత్రి పై ప్రకటన చేశారు.

పాంకేతిక సిబ్బంది కరవుభత్యాన్ని రెండేళ్ళక్రితం పెంచగా, ఇతర సిబ్బంది వేతనాలను ఇంతవరకు పెంచలేదని శ్రీ రాజా అన్నారు. పాంకేతికేతర సిబ్బంది దాని కోసం చాలాకాలంగా ఆందోళన చేస్తున్నారని, ఆ సంఘం కన్వీనర్ అయిదు రోజులుగా నిరాహారదీక్ష చేస్తున్నారని శ్రీ రాజా చెప్పారు.

ఉద్యోగుల వేతనాల సవరణపై తాను ఎప్పుడు ప్రకటన చేయబోతున్నదీ మంత్రి శ్రీ రాజారామ్ చెప్పారు.

ఉద్యోగులకు, బోర్డుకు మధ్య సంప్రతింపుల ద్వారా ఒప్పందం జరగవలసివున్నదని ఆయన అన్నారు.

వివిధ తరగతుల ఉద్యోగుల వేతనాల వ్యవస్థలోగల లొటుపాట్లనుకూడా ఈ కమిటీ పరిశీలించగలదని మంత్రి అన్నారు.

ఆందోళనలు, నిరాహారదీక్షలకు ప్రభుత్వం లొంగబోదని మంత్రి స్పష్టంచేశారు.

ఎట్టి ఒప్పందం కుదిరినా దాన్ని 1974 ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి అమలు జరపగలమని మంత్రి చెప్పారు.

ఆ కమిటీ గుర్తించబడిన ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు అందరూ కలరని, సంప్రదింపులద్వారా ఒప్పందానికి రావలసిందిగా ఉద్యోగులకు సలహా ఇవ్వాలని మంత్రి సూచించారు.

జులైలో నియమించిన నాలుగు వేలమంది ఉపాధ్యాయుల భవిష్యత్తు

శాసనమండలిలో మంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 12— కేంద్ర ప్రభుత్వం మాదిచ్చిన అయిదులక్షల ఉద్యోగాల పథకంక్రింద గత జులైనెలలో నియమించిన నాలుగు వేలమంది ఉపాధ్యాయులను వచ్చే జూలైలో ఖర్చీ చేయాలా లేక నందయతీ సమీక్షలు, జిల్లా పరిషత్తుల క్రింద కొత్తపోస్టులు ఏర్పాటుచేసి ఖర్చీ చేయాలా అన్నదీ ప్రభుత్వం పరిశీలనలో కలదని విద్యాశాఖ మంత్రి శ్రీ పందరి కృష్ణారావు నేడు శాసనమండలిలో తెలియజేశారు.

శ్రీ ఎస్. రామకృష్ణయ్య, శ్రీ పి. భుజంగరావు ఒక నామినేషన్ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఈ పథకంక్రింద నియమితులైన ఉపాధ్యాయులకు గతి అదు నెలలుగా వేతనాలు లేవని అన్నారు.

ప్లానింగ్ కమిషన్ మార్గదర్శకాల మేరకు 1973 జులై నుంచి 1974 ఫిబ్రవరివరకు తొమ్మిది నెలలకోసం నెలకొల్పింది. ప్రాథమికపై ఆయా జిల్లా పరిషత్తులలో నాలుగు వేల మంది ఉపాధ్యాయులను నియమించడం జరిగింది. ఇందుకుగాను 60 లక్షలు ఖర్చుకాలదని అందామా వేశామని మంత్రి చెప్పారు.

అవసరమైన మొత్తంలో 10.50 లక్షలు రాష్ట్ర ప్రణాళికా బడ్జెట్‌నుంచి ఇవ్వవలసి వుంటుందని, ఈ డబ్బును విడుదలచేసే విషయంపై వీలైనంత త్వరలో నిర్ణయం చేయడం జరుగుతుందని కూడా మంత్రి శ్రీ పందరి తెలియజేశారు.

ముఖ్యమంత్రికి ప్రతిపక్షాలకు మధ్య వాగ్వివాదం

శాసనమండలిలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 13— ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన తరువాతపక్షుల అనుమతితో ముఖ్యమైన అత్యవసర అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే విషయంపై నేడు శాసనమండలిలో ముఖ్యమంత్రికి, ప్రతిపక్ష సభ్యులకుమధ్య కొద్ది సేపు వివాదం జరిగింది.

ప్రశ్నోత్తరాల సమయం తరువాత శ్రీ పి. వి. రావువారి లేవి కంట్రోలర్ ఆడిటర్ జనరల్ 1972-73 నివేదికలో ఉన్న రాష్ట్రానికి అప్రతిష్ఠ తెచ్చే సంఘటన ఒకటి ప్రస్తావించడం జరిగిందని, అది పత్రికలలో వచ్చిందని, దానిని గురించి ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేయాలని కోరగా, దానిపై నోటీసు ఇస్తే సమాధానం చెప్పడం సాధ్యం అవుతుంది కాని ఒక్కసారి లేచి, చేసే ప్రస్తావనలపై సమాధానాలు చెప్పడం వీలుపడదని, ఇలాంటి ప్రస్తావనలపై ఒక పద్ధతి పెట్టుకోవాలని, శాసనసభలో 341 వ నిబంధన ఒకటి పెట్టుకున్నారని, అలాంటిదే ఇక్కడ కూడా ఏర్పరచుకుంటే బాగుంటుందని ముఖ్యమంత్రి సూచించారు.

ఈ అంశాన్ని సావధాన తీర్మానం రూపంలోగాని, స్వల్ప వ్యవధి ప్రశ్న రూపంలోగాని పరిశీలనకు తీసుకువచ్చవని ముఖ్యమంత్రి సూచించారు.

శ్రీ వి. వి. రావువారు: ముఖ్యమంత్రిగారు శాసనసభ్యులకి చాలా అదుగా వస్తున్నారు. వారు రావడమే అవుతూవస్తోంది. ఇవ్వాళ పద్నాలుగు. అందుకే సభాధ్యక్షుని అనుమతితో ప్రస్తావించాము. ముఖ్యమంత్రిగారు శాసనసభలోనే ఎక్కువసేపు గడుపుకున్నారు. శాసనమండలి కూడా వున్నదని గుర్తుంచుకోండి.

ముఖ్యమంత్రి: పని కార్యక్రమాలు సాయంకాలం పెట్టుకుంటే ఇక్కడే వచ్చి కూర్చుంటాను.

"కాశ్మీర్‌పై పాకిస్తాన్‌కు ఎట్టి హక్కులేదు"

అబ్దుల్లా పునరుద్ఘాటన

శ్రీనగర్, ఆగస్టు 13— జమ్మూ కాశ్మీర్‌పై పాకిస్తాన్‌కు చట్టబద్ధంగా నైతికంగా, రాజ్యాంగబద్ధంగా ఎట్టి హక్కులేదని షేక్ అబ్దుల్లా నిన్న ఇక్కడ పునరుద్ఘాటించారు.

జమ్మూ - అరిక్

శ్రీ సి. వి. కె. రావుకు మంత్రి పదవి

ముఖ్యమంత్రి సంసిద్ధత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 13— ఆహార పరిస్థితి తక్కువదిగరిగి, ధరలు అదుపులోకి తెచ్చుకోగలిగితే తాను నెలరోజులపాటు శ్రీ సి.వి.కె రావును మంత్రివర్గంలో ఇవ్వడానికి సిద్ధమేనని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అసెంబ్లీలో అన్నారు.

ఆహార పరిస్థితి, ధరలు పెరుగుదలపై తర్వాత శ్రీ సి. వి. కె రావు ప్రసంగిస్తూ, ప్రభుత్వం అనుసరిస్తున్న పొరపాటు విధానాలను విమర్శించారు. ఉద్రేగపూరితంగా ఆయన ముఖ్యమంత్రి పద్దేశించి మాట్లాడుతూ, సమర్థులైనవారిని మంత్రివర్గంలో వేసుకోవాలనే సలహా ఇచ్చారు.

వెంటనే ముఖ్యమంత్రి లేచి ఆ పదవిని శ్రీ సి.వి.కె.రావుకు యివ్వగలనని అన్నారు. "నేను ఆ పదవిని స్వీకరిస్తాను. ఒక పరిస్థితిలో తీసుకోలేదు. అయితే, నెలరోజులలో మీరు నన్ను బర్తరఫ్ చేస్తారు" అని శ్రీ సి.వి.కె రావు అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం

ఆహారధాన్యాలను వెలికితీసేందుకు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 13— దొంగ బిల్లులను, ముఖ్యంగా విద్యాపరమైన వస్తువులను వెలికితీయడానికి రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం ప్రారంభిస్తుంది.

ఈ ఉద్యమంలో పి. వి. ఐ కిరణ్ వలె యువజన విద్యార్థి సంఘాలు, కార్మిక సంఘాలు కూడా పాల్గొంటాయి. ఈ ఉద్యమం వచ్చే నెల అంతా జరుగుతుంది.

ఆగస్టు 21 వ తేదీన జిల్లా, తాలూకా ప్రభుత్వ కార్యాలయాల వద్ద పికెటింగ్ జరుగుతుంది. సెప్టెంబర్ 2, 3, 4 తేదీలలో ప్రభుత్వ కార్యాలయాల ఘెరావ్.

కరెవరం హరిజనుల సంఘ బహిష్కరణ వార్త

అసెంబ్లీలో ముఖ్యమంత్రి తిరస్కృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 13— తెనాలి తాలూకా కరెవరం గ్రామంలో దళిత రైతులు హరిజనులను సామాజిక బహిష్కరణ చేశారన్న వివరాలను ముఖ్యమంత్రి అసెంబ్లీలో తిరస్కరించారు.

శ్రీ ఎన్. వెంకటరత్నం కాల్ అటెన్షన్ నోటీసుకు ముఖ్యమంత్రి ప్రతిస్పందిస్తూ ఆ గ్రామంలో హరిజనులకు, కొండదొరల్యాములకుమధ్య తగాదా వున్నట్టు అంగీకరించారు. గుంటూరుజిల్లా కలెక్టరు స్వయంగా తెనాలి వెళ్ళి తగాదాను పరిష్కరించారని ఆయన చెప్పారు.

గుంటూరు జిల్లా కలెక్టరు పేదలకు సేవ చేయాలన్న ఆదర్శగల వ్యక్తి అని, కనుక పత్రికలు ఆందోళన చెందవలసిన అవసరంలేదని శ్రీ వెంగళరావు అన్నారు.

పరస్పరపక్షాల మధ్య తీవ్రంగా విమర్శలు జరిగాయి. ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, హిందూ పూర్ తాలూకాలో మగాడి యువతి మానభంగం జరిగిన విషయాన్ని కూడా తిరస్కరించారు.

ఆ గ్రామంలో రెడ్లకు, మగాడీలకుమధ్య భూమి తగాదా వుందని, దాని పరిష్కారం ఉపయోగపడేలా కొట్టకున్నాయని శ్రీ వెంగళరావు చెప్పారు.

ఆ గ్రామానికి పాయుధ రిజర్వ్ పోలీసు బలగాలను పంపడం జరిగిందని అదుపులోకి తెచ్చామని ఆయన అన్నారు.

ఉరవకొండపై కొట్టాటకేసులు ఏమో వస్తాయని. 31 మంది రెడ్లు, 21 మంది మగాడీలు అరెస్టయ్యారని శ్రీ రావు తెలిపారు.

రాష్ట్రపతి పాలననాటి చట్టాలపై ప్రభుత్వం సవరణ బిల్లు

శాసనమండలిలో ప్రతిపక్షాల అభ్యంతరం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 13— రాష్ట్రపతి పాలన కాలంలో మన రాష్ట్రానికి పార్లమెంటు చేసిన చట్టాలు తప్పనిసరి రెండింటిని తిరిగి తప్పనిసరిగా చేయవలసి, రెండింటి ఉనికిని హరించుకొనే ఎల్లు ప్రతిపాదన మన చాయిదా నేపథ్యంలో ప్రతిపక్ష సభ్యులు మొన్న శాసనమండలిలో విజయం పొందారు.

చిలుకు ప్రతిపాదించడం రాజ్యాంగ బద్ధం కాదని జనసంఘం పక్షం నాయకుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ, ఉపాధ్యాయ నాయకుడు శ్రీ వి. ఏ. రామచారి ప్రవేశపెట్టిన విషయం విలీనంగనలపై తన రూలింగ్ యివ్వడానికి సభాధ్యక్షుడు శ్రీ వెంకటసుబ్బయ్య బిల్లు పోవచ్చునని తాయిదా వేశారు.

సవరణ బిల్లులోపాటు, ప్రధాన చట్టం లోని అంశాలను చేర్చిన అనుబంధం బిల్లులో ఒక భాగం కాదని మంత్రి శ్రీ మందలి తెలియజేశారు.

ప్రధాన చట్టాలను పరిశీలించి, ప్రవేశపెట్టి, దానిని తిరిగి సవరణ చేయడంకాని, ఉనికి హరించుకొనడంకాని జరగాలని, ప్రధాన చట్టాలు సభ ముందు వుంచకుండా వాటికి సవరణల బిల్లును ప్రతిపాదించడం పెళ్ళి కొడుకు లేకుండా పెళ్ళిబట్టకు మంగళసూత్రం కట్టినట్టు ఎంతందని శ్రీ జూపూడి వాదిస్తూ, రాజ్యాంగంలోని 366 (4) నూ, కాన్ని ఉదహరించారు.

ప్రధాన చట్టం లేనిదే, సవరణ బిల్లులో కొన్ని సవరణలు ప్రతిపాదించే అవకాశం సభ్యులకు లేకుండా పోయిందని శ్రీ రామచారి వాదించారు.

శాసనసభలో ఇలాంటి వివాదమే వచ్చింది. ఆ తరువాత సభానతి ఇచ్చిన తీర్పుకు దృష్టాంత, ఇక్కడ కూడా బిల్లును ఆమోదించాలని శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు చేసిన విజ్ఞప్తిని సభ్యులు త్రోసి పుచ్చారు.

రాష్ట్రపతి ప్రత్యేకాధికారాలు

శ్రీ త్రిదిబ్ చౌధురి అభిప్రాయం

తిరువేంద్రం, ఆగస్టు 13—రాజ్యాంగంలోని అధికరణ మార్పులకు అనుగుణంగా ప్రభుత్వ విధానాలను మలచే బాధ్యత రాష్ట్రపతికి కలదని విన్న ఇక్కడ రాష్ట్రపతి పదవికి ప్రతిపక్షాల అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ త్రిదిబ్‌కుమార్ చౌధురి అన్నారు.

తన పరిపాలన ప్రభుత్వం ఒకవేళ పాటించకపోతే రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం తనకు గల ప్రత్యేకాధికారాలను రాష్ట్రపతి వినియోగించవచ్చునని కూడా ఆయన మాటిచ్చారు.

తిరువేంద్రం ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో శ్రీ చౌధురి మాట్లాడుతూ పలు అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

రాష్ట్రపతి పదవికి ఎన్నికైతే శ్రీమతి గాంధి ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేస్తారా? అని అడిగిన ప్రశ్నకు శ్రీ చౌధురి ఇలా బదులు చెప్పారు:

"నేను రాష్ట్రపతిగా ఎన్నిక కావడం అనే తరిత్రాత్మక సంఘటన జరిగితే తన ప్రభుత్వం ప్రజల అభిమానాన్ని కోల్పోయిందన్న విషయాన్ని శ్రీమతి గాంధికి నేను తప్పక తెలియజేస్తాను. ఉత్తమ రీతిలో నేను పార్లమెంటు సంప్రదాయం అనుసరించి వ్యవహరించడానికి నమస్కరిస్తాను."

శ్రీ చౌధురి ఇంకా ఇలా అన్నారు: "అవసరమైతే నేను అభిశంసనకూడా కోరతాను. నా వాదాన్ని విస్పష్టంగా తెలియజేస్తూ నమస్కారం ప్రజలముందు పెడతాను."

కేరళలో ఆర్.ఎస్.పి. దేశంలోని ఇతర ప్రాంతాలలోగల ఆర్. ఎస్. పి. పూర్తిగా విన్న మైనవని ఆర్.ఎస్.పి. ప్రధాన కార్యదర్శి రాష్ట్రపతి పదవికి ప్రతిపక్షాల అభ్యర్థి శ్రీ త్రిదిబ్‌కుమార్ చౌధురి అన్నారు.

ఉపన్యాసాలపై ప్రథమంగా సీలింగ్

రాష్ట్రంలోనే మొదలైనట్టు డాక్టరు సినారె ఛలోక్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 13— దేశం మొత్తంమీద ఉపన్యాసాలపై సీలింగ్ విధించింది మొట్ట మొదటి పార్టీ మన రాష్ట్రంలోనే.

ఈ విషయాన్ని గత సాయంత్రం అక్కినేని సమ్మాన సభలో ప్రముఖ కవి డాక్టరు సి. నారాయణరెడ్డి ప్రకటించారు. రవీంద్రభారతి నిర్మాణం జరిగిన తర్వాత ఇక్కడ కేవలం సాంస్కృతికోత్సవాలు మాత్రమే జరగవలసి వుంటుందని ఉపన్యాసాలు అర్థగంటకాలం మించరాదని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.

అయితే శ్రీ పిడతల రంగారెడ్డి, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, డాక్టరు ఎం. చెన్నారెడ్డి, డాక్టరు సి. నారాయణరెడ్డి, శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ప్రసంగాల కాలం రెండు నుంచి రెండు గంటల కాలం పట్టింది.

ఈ కాలవ్యవధి నిబంధన సమ వినోదకరం. రవీంద్ర భారతి కాలం మంత్రి డాక్టరు దేవానందరావు ప్రత్యేక విజ్ఞప్తి పురస్కరించుకుని పరిశీలించడం జరిగిందని తెలుస్తున్నది.

ముఖ్యమంత్రికి శ్రీ అక్కినేని సలహా

హైదరాబాద్, ఆగస్టు 13— రాజకీయాలతోను, వివిధ కార్యక్రమాలతోను నిరంతరం కార్యనిమగ్నులయ్యే ముఖ్యమంత్రి శ్రీ కె. వెంగళరావుకు కాస్సేపు విశ్రాంతికి సినిమా చూడవలసిందిగా ప్రముఖ నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు గత సాయంత్రం సలహా ఇచ్చారు.

వజ్రోత్సవం ప్రారంభించి, 30 ఏళ్ళు గడిచిన సందర్భాన్ని పురస్కరించుకుని తనకు జరిగిన సన్మాన సందర్భంగా రవీంద్రభారతిలో ఆయన ఈ సూచన చేశారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి, డాక్టరు ఎం. చెన్నారెడ్డి తమ తలలపై గూళ్ళుకట్టుకున్న చిక్కులను గడిచినవి కాస్సేపు మర్చిపోవడానికి విరివిగా సినిమాలు చూసేవారని. అందుకే వారికి సినిమాలపై ఇంత మక్కువ అన్నారని శ్రీ అక్కినేని అన్నారు.

పార్లమెంటులో ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 13— రాష్ట్ర మంత్రిత్వశాఖ సమ్మె చేసిన ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలు తీసుకుంటున్నదని దాన్ని రాష్ట్ర మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా వేడు లోకసభలో ఖండించారు. గుర్తింపుకోసం రెండు సంఘాలు పరస్పర లక్ష్యాలు ప్రభుత్వానికి తెలియజేయవచ్చునని ఆయన అన్నారు.

పెన్షన్ స్కీములకు ఆయన జవాబు చెబుతూ అరెస్టుచేసిన 19 వేల మంది లో సుమారు 600 మంది మాత్రం ప్రస్తుతం జైలులో వున్నారని ఆయన తెలియజేశారు.

విదేశీ పెట్రోలు కంపెనీల స్వాధీనానికే కృతనిశ్చయం

భారతీయ ప్రయోజనాల దృష్ట్యా విదేశీ పెట్రోలు కంపెనీలను స్వాధీనంచేసుకోవడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో వున్నదని పెట్రోలియం, రసాయనాల మంత్రి శ్రీ డి. కె. బరువా వేడు లోకసభలో చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎట్టి ప్రతిపాదన వచ్చినా ప్రభుత్వం పరిశీలిస్తుందని ఆయన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అయితే, విదేశీ ఆయిల్ కంపెనీలు పరిశ్రమించగలవనే అనుమానాన్ని ఆయన వ్యక్తంచేశారు.

పెట్రోలియం ఉత్పత్తుల వినియోగం తగ్గుదల

ఈ సంవత్సరం మొదటి అయిదు మాసాలలోను పెట్రోలియం ఉత్పత్తుల వినియోగం అరు శాతం తగ్గిపోయినట్టు శ్రీ డి. కె. బరువా మరొక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రూడ్ ఆయిల్ ధర పెరిగిన వలనంగా, వాడకంపై పెన్నుల విధించడం జరిగిందని ఆయన చెప్పారు.

డీసెల్ వాడకంపై నిర్బంధాలకు యోచన

విజాపూర్, ఎల్ కె. పి సంస్థలలో విద్యుత్ శక్తి ఉత్పత్తికి డీసెల్ వాడకాన్ని నిషేధించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు శ్రీ బరువా మరొక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

కార్మిక వివాదాల విచారణకు ప్రత్యేక బెంచి

కార్మిక వివాదాలను విచారించేందుకు హైకోర్టులో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని న్యాయ శాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే వేడు లోకసభలో ప్రకటించారు.

బొగ్గు ఆధారంగా ఎరువులు

ప్రస్తుతం బొగ్గుపై ఆధారపడి ఎరువులను ఉత్పత్తిచేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ సి. పి. సింధే కన్న రాజ్యసభలో చెప్పారు.

ఎరువుల దిగుమతికి పార్యమైన ప్రత్యామ్నాయ దీర్ఘకాలిక ఒప్పందాలు కుదుర్చుకొనడానికి కృషి జరుగుతున్నదనికూడా ఆయన తెలియజేశారు.

బీహార్‌లో వరదలు

అనధికారంగా 40 వేల టన్నుల ఆహార ధాన్యాలు నష్టపోయినట్టు తెలిసింది. రాష్ట్రంలో వరదల వల్ల నష్టం అంచనావేయడానికి అధికారుల బృందాన్ని పంపనున్నట్టు బీహార్ ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తిచేసింది.

ఉన్నత విద్యకు విడిగా డైరెక్టరేట్

కాలేజి టీచర్ల విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 13— ఉన్నత విద్యాశాఖకు ప్రత్యేకంగా డైరెక్టరేట్ ఏర్పాటుచేయవలసిన అవసరమున్నదని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ టీచర్స్ సంఘం ప్రతినిధివర్గం విద్యాశాఖ మంత్రిని కలుసుకుని వివరించింది. ప్రతి డిపార్టుమెంటుకు సంఘం అధ్యక్షులు శ్రీ వి. మాధవరెడ్డి నాయకత్వం వహించారు.

ఇందుకు అనుగుణంగా వినిపించవలసిన పనిచేయాలని ముఖ్యమంత్రికి సమర్పించిన వినతిపత్రంలో వారు విజ్ఞప్తిచేశారు. ఇందువల్ల కాలేజీ విద్యాభివృద్ధికి మాత్రమే కాదు డైరెక్టరేట్ ఏర్పాటును నీడకలుగుతుందని వారు పేర్కొన్నారు.

సంగ్రహ వార్తలు

లక్నో, ఆగస్టు 13— ఉత్తరప్రదేశ్‌లో సంభవించిన వరదలలో 81 కోట్ల రూపాయల మేరకు నష్టం వాటిల్లినట్లు అధికార అంచనాలవల్ల తెలుస్తున్నది.

పరిస్థితి ఎదుర్కొనడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని ఆరు కోట్ల రూపాయల తక్షణ సహాయం కోరినట్టు అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

బీహారు పట్టణంలో వరదనీరు

పాట్నా, ఆగస్టు 13— బీహారులో మరొక పెద్ద పట్టణం పూర్ణియాలో వరద నీరు ప్రవేశించినట్టు ఇక్కడికి అందిన వార్తలమేరకు తెలుస్తున్నది.

బంగ్లాదేశ్‌లో వరదలు

ఢాకా, ఆగస్టు 13-బంగ్లాదేశ్‌లో వరద దాడికి గురైనవారికి ప్రభుత్వ ఆహార కార్యక్రమం మంది 20 లక్షల 60 వేల డాలర్ల తక్షణ సహాయాన్ని వేడుకుంది ప్రకటించారు.

బీహారు ఎన్.జి.ఓ. ల సమ్మె

పాట్నా, ఆగస్టు 13 — బీహారు ఎన్.జి.ఓ. లలో ఒక వర్గంవారు తమ కొన్ని డిమాండ్ల సాధనకు నిన్న అర్ధరాత్రి మంచి సమ్మె ప్రారంభించారు.

కలకత్తాలో విద్యుత్ కొరత

కలకత్తా, ఆగస్టు 13— కలకత్తాలో నిన్నటినుంచి విద్యుత్ సరఫరాపై ఆంక్షలు విధించారు.

విద్యుత్ సరఫరాపై ఆంక్షలు విధించడం దురదృష్టకరమైన అనివార్యమని పరిశ్రమల మంత్రి శ్రీ కె. డి. మాలవీయ అభిప్రాయపడ్డారు.

కలకత్తాలో విద్యుత్ కొరతకు కారణాలు ఆయన వివరించారు.

ఇల్లుకూలి ఇద్దరి మృతి

అల్వార్, ఆగస్టు 13— నగరం పాలిమేలో ఒక ఇల్లు కూలిపోయిన పరిణామంగా ఆ ఇంటి నిద్రిస్తున్న ఇద్దరు వ్యక్తులు మరణించారు. మరి ముగ్గురికి గాయాలు తగిలాయి.

ఖైదీల పలాయనం

దేవఘడ్, ఆగస్టు 13—నిన్న పాయంత్రం ధన్‌బాదు కోర్టులో విచారణలో వున్న 13 మంది ఖైదీలు దాంబులు విసిరి తప్పించుకొని పారిపోయారు. ఈ సంఘటనలో మరొక ఖైదీకి గాయాలు తగిలాయి.

నక్సలైట్ అరెస్టు

ధర్మపురి, ఆగస్టు 13— తమిళనాడు బెంగళూరుకు చెందిన ప్రముఖ నక్సలైట్ నాయకుడు శ్రీ వీరమోహన్‌ను నేహల్ పోలీసులు అరెస్టు చేసినట్టు పోలీసు సూపరింటెండెంటు శ్రీ వి. శ్రీ. సా తెలియజేశారు.

వెయ్యి ఉక్కు కర్మాగారాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 13 — ఈ సంవత్సరం ఆఖరుకు దేశంలో వెయ్యి చిన్న చిన్న ఉక్కు కర్మాగారాలు ఏర్పాటు చేయాలని కేంద్ర ఉక్కు గనుల మంత్రి శ్రీ కె. డి. మాలవీయ ఆదేశిస్తున్నారు. ఈ ప్రతిపాదనను తాను తీవ్రంగా విరోధిస్తున్నట్టు ఆయన తన మంత్రిత్వ శాఖకు ఎత్తగలిపిన పార్లమెంటు సభ్యుల సంప్రదింపుల సంఘం సమావేశంలో పేర్కొన్నారు.

మినీ ఉక్కు ఫ్యాక్టరీల స్థాపన పథకం

భ్రమాజనితమని ఎగుమతి వ్యాపారస్తుల వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఆగస్టు 13— ఈశాన్యరాష్ట్రాలకు పెద్ద మినీ స్టీల్ ఫ్యాక్టరీలను నెలకొల్పాలని కేంద్ర ఉక్కు గనుల వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవీయ చేసిన పథకం పాంకేతికమైనది, వదితర కారణాలవల్ల రూపం దరించలేదని ఉక్కు ఎగుమతి వ్యాపారస్తులు పేర్కొన్నారు.

శ్రీ మాలవీయ పథకం అతరణ సాధ్యంకాదని, కేవలం ప్రచారకోసమేనని వారు వ్యాఖ్యానించారు.

ఆయన సంకల్పించిన పంద ఫ్యాక్టరీలలో నాలుగు పంద అయినా నెలకొల్పడానికి దేశంలో విద్యుత్‌కొరత, ముడి పదార్థాల కొరత తీవ్రమైన ఆటంకాలు కాగలవని వివరించారు.

విద్యా సంస్థలలో విచిత్ర సంప్రదాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 13— విద్యా సంస్థలలో కొంగా చేరే విద్యార్థులను సీనియర్ విద్యార్థులు వరదా కొనసాగించే అనాగరిక సంప్రదాయాన్ని (రేగింగ్) పూర్తిగా శాశ్వతంగా పట్టు పెట్టేందుకు అనువైన ఉపాయాలను అన్వేషించి నివేదిక సమర్పించేటట్టు సభ్యుల బృందాన్ని విద్యా వేత్తలతో కూడినసంఘాన్ని ఏర్పాటు చేయవలసిందని పోషణిస్తు ఆయన కుడు శ్రీ సమరేగుహ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కోరారు.

శ్రీమతి గాంధికి ఒక లేఖ వ్రాస్తూ శ్రీ గుహ, "రేగింగ్" అన్నది భారతీయ సంప్రదాయాలకు, విలువలకు పూర్తిగా విరుద్ధం అని పేర్కొన్నారు.

విద్యాసంస్థలలో, ముఖ్యంగా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో కొత్తగా చేరే విద్యార్థులపై "రేగింగ్" పేరిట జరిగే అత్యాచారాలను గురించి రిపోర్టులు అందినప్పుడు ఆయన ఈ లేఖ వ్రాశారు.

పారిశ్రామిక శాంతి

యజమానులకు, కార్మికులకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 13—రాష్ట్రంలో త్వరితగతిని పారిశ్రామికీకరణకు ప్రస్తుతం వున్న మంచి వాతావరణాన్ని కాపాడవలసిందని పరిశ్రమల యజమానులకు, కార్మికులకు ముఖ్యమంత్రి శ్రీ కె. వెంగళరావు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర భద్రతా పరిస్థితులు, రిజర్వులను వంతపెడుతూ ముఖ్యమంత్రి ఈ విజ్ఞప్తి చేశారు. కార్మికుల భద్రత, ఆరోగ్యం మొదలగునవి బాధ్యత పారిశ్రామిక యాజమాన్యం పై ఎక్కువగా వుంటుని ఆయన అన్నారు.

అఖిల భారత స్థాయిలో పోల్చి చూచినప్పుడు రాష్ట్రంలో పరిశ్రమలలో ప్రమాదాల రేటు చాలా తక్కువగా వున్నప్పటికీ ఆ ప్రమాదాలను ఇంకా తగ్గించవలసిన బాధ్యత అందరిమీదవుందన్నారు.

ఈ ఉత్సవ సభకు రాష్ట్ర కార్మిక కాలుష్య మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసు అధ్యక్షత వహించారు. భద్రతాధర్మాలపాలనం చేసే స్వయం పెట్టుబడిగా యజమానులు గుర్తించాలని ఆయన చెప్పారు.

తొలుత ఫ్యాక్టరీల చీఫ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. నరసింహరాజు ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతూ, భద్రత వివరాలలో కార్మికులకు ప్రాథమిక సూత్రాలపై శిక్షణ ఇచ్చే కార్యక్రమం నడిచేలవలే వున్నట్టు తెలియజేశారు.

ఎరువుల రవాణా చార్జీ

హైదరాబాద్ ఆగస్టు 13—అసెంబ్లీలో నిన్న శ్రీ చేమూరి కాళయ్య వ్రాసిన వ్యవధి ప్రశ్నకు సమాధానంచెబుతూ,రవాణామంత్రి శ్రీ జె. వెంకట్రావు, ఖమ్మంజిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ 50 కిలోల ఎరువుల బస్తా రవాణా ఛార్జీ కింద అయిదు నుంచి ఏడు రూపాయలు వసూలు చేయడం ఎత్తివేసిన అంగీకరించారు.

ఈ విషయం పరిశీలించి లాభ నష్టాలు లేని ప్రాతిపదికపై దాన్ని నిర్ణయించవలసిందిగా రవాణా మ

ఆలయ భూముల దుర్వినియోగం

అసెంబ్లీలో అరోపణ

హైదరాబాదు ఆగస్టు 13— దేవాదాయ శాఖ మంత్రి శ్రీ సాగినూ్యనారాయణరావు. శాసనసభ్యులు ఇటీవల శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం భూములు కబ్జాకు గురి కావడం గురించి ప్రశ్నించిన సందర్భంలో శ్రీ శ్రీనివాసరెడ్డి ప్రశ్నకు జవాబుగా మంత్రి తెలియజేశారు. ఈ సమస్య ప్రభుత్వం ముందుకు వచ్చినప్పుడు మంత్రి వర్గ నిర్ణయం చేసుందన్నారు.

ఆత్మకూరులో జూనియరు కాలేజి ప్రారంభం

ఆత్మకూరు, ఆగస్టు 13 — కర్నూలు జిల్లా ఆత్మకూరులో ప్రభుత్వం జూనియర్ కాలేజీ ఒకటి ఏర్పరచేదీ నుంచి ప్రారంభమైంది.

స్థానిక సర్పంచు, పరిషత్ గ్రామాలవారు కలిసి లక్షరూపాయలను సేకరించి ఇందు కోసం ప్రభుత్వానికి అందచేశారు.

పత్తికొండ కాకు చెందిన దాదాపు 40 గ్రామాల బాలురకు ఈ కాలేజి అందుబాటులో వుండగలదు.

సవరణ

"ఆంధ్రజ్యోతి" 13.8.74 తేదీ నందలి అరవ పేజీలో "అసెంబ్లీలో పెళ్ళి ప్రసక్తి" అనే శీర్షిక క్రింద ప్రచురించిన వార్తలో శ్రీ పేయనికొండ్రపాటికి బదులు శ్రీమతి విజయలక్ష్మి పేరు పొరపాటుగా ప్రచురితమైంది. ఈ పొరపాటుకు చింతిస్తున్నాము. — ఎడిటర్.

తీరవాణి

గురువారం, ఆగస్టు 15

విజయవాడ

ఉ॥ 7-15 ధ్వజారోహణ మిద జాతీయ పతాకావిష్కరణ: రికార్డింగ్ కామెంటరీ 8-20 చిత్రతరంగిణి 8.30 "అది కావ్యావతరణం" వాద్యగోష్ఠి పై పండితుల సమీక్ష ఇక్కడ ప్రత్యేక సంగీత రూపకం. కూర్పు: సమ్రాట్ వి. రాజకాంతారావు గ్రంథనం: ఓలేటి వెంకటేశ్వరరావు సా॥ 11-45 కి తరంగిణి 12-05 ఎన్. గోపాలకృష్ణం. 12 40 వాతావరణం వచ్చిన సమాచార ప్రగతి. రాత్రంలో బ్యాంకులు ప్రసారం: కె. కె. రాయణ. 6-30 పి. పీతాంబర్, ఎ. ఆనందమూర్తి దేవి. 7-15 వ్యవసాయం. వార్తలు ప్రసారం: పి. వెంకటప్పయ్య 8.00 స్వాతంత్ర్యదినోత్సవాల వారోత్సవాలు రేడియో రిపోర్టు 9.15 జి. శ్రీనివాసమూర్తి అంగ ప్రసారం 10.00 ఎం. వాణిముకేశ్వర వయోలిన్. వి. వి. కనకదుర్గ: కయోలిన్ చిందిసూరి రామమోహన పుణ్యమృదంగం.

హైదరాబాద్ — ఎ

ఉ॥ 7-30 సూర్యనమస్కారాలు 7.45 కామాక్షి సుప్రభాతం 1.10 చిత్రతరంగిణి 7-15 26 ఏండ్ల స్వతంత్రత గురించి గోష్ఠి సమర్పణ కె. వి. ఎస్. రావు 7 45 స్వాతంత్ర్య దినోత్సవ సందేశం: అధ్యక్షులు జేజేకే మంత్రి శ్రీ జె. వెంకటరావు 8.00 దేశం పతాకావిష్కరణ గోష్ఠి నిర్వహణ: వేటూరి ప్రభాకరశాస్త్రి 8.30 పాత పాటలు ఆనాటి సంగీత అవసరమా: దర్శ 8-15 జానపద వాద్యగీతాలు: అనిసూయాదేవి. పశాదేవి 10-00 ఎం. బాలమురళీ కృష్ణ

హైదరాబాద్ — బి

ఉ॥ 7-05 ఎం ఆమున 7-20 మహమ్మద్ అలీపుట్టినరోజు 7-30 పిల్లిగానే 8.10 చిత్రతరంగిణి 8.30 "అది కావ్యావతరణం" వాద్యగోష్ఠి పై పండితుల సమీక్ష 2-30 పిల్లిగానే 2 30 హిందూస్థానీ సంగీతం 2.50 ఎస్. కె. ఓజా లక్ష్మీరాయి తబలా ఎస్ కె. ఓజా బృందం వారు 5-30 ఎం. ఎస్. పద్మిని 5 45 చిత్రసీమ 6-10 ఉర్దూ వియా విద్యాలయం అధ్యాపకులు విద్యార్థుల అంగ్ల కార్యక్రమం 6-50 పిల్లిగానే 7-05 పి. పద్మప్రియ: పిల్లలు 8-35 ఉషా బృందం.

మద్రాస్ — ఎ

ఉ॥ 7-30 సూర్యనమస్కారాలు 7.45 కామాక్షి సుప్రభాతం 1.10 చిత్రతరంగిణి 7-15 26 ఏండ్ల స్వతంత్రత గురించి గోష్ఠి సమర్పణ కె. వి. ఎస్. రావు 7 45 స్వాతంత్ర్య దినోత్సవ సందేశం: అధ్యక్షులు జేజేకే మంత్రి శ్రీ జె. వెంకటరావు 8.00 దేశం పతాకావిష్కరణ గోష్ఠి నిర్వహణ: వేటూరి ప్రభాకరశాస్త్రి 8.30 పాత పాటలు ఆనాటి సంగీత అవసరమా: దర్శ 8-15 జానపద వాద్యగీతాలు: అనిసూయాదేవి. పశాదేవి 10-00 ఎం. బాలమురళీ కృష్ణ

మద్రాస్ — బి

పా॥ 4.15 అమల సమీక్ష. 6.00 హిందూస్థానీ సంగీతం. 6.30 స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక కార్యక్రమం వాచాదారి. నాటక రచన—శ్రీరామచంద్రుడు.

తెలుగు అకాడమీని మూసివేసే అవకాశం

శ్రీ పి. వి. ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 13—డిగ్రీ తరగతుల వరకు, తెలుగు మీడియం విద్యార్థుల అవసరమయ్యే విధి పాఠ్యపుస్తకాలు తెలుగులో ప్రచురించడం దాదాపు పూర్తికావడంతో తెలుగు అకాడమీ మూసివేసే అవకాశం కనుచూపుమేరలోనే వున్నదని మాజీ ముఖ్యమంత్రి, తెలుగు అకాడమీ అధ్యక్షులు శ్రీ పి. వి. నరసింహారావు ఇటీవల అభిప్రాయం వెలిబుచ్చారు.

తెలుగు అకాడమీ వెంకట్రావు ఆధ్వర్యంలో ప్రారంభమైన సందర్భంగా, మొన్న అకాడమీ ప్రచురించిన 13 కొత్త పుస్తకాలను శ్రీ నరసింహారావు ఆవిష్కరిస్తూ ఈ అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

సభకు విద్యా శాఖ కార్యదర్శి శ్రీ దిలీప్ జావేద్ అధ్యక్షత వహించారు.

అంతకుముందు ఇంటర్మీడియట్ డిగ్రీ కళాశాలలో తెలుగులోనే అయినప్పటికీ ఇంగ్లీషు మీడియం తరగతులు నిర్వహించవచ్చునని ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను అనికార రహస్యం వంటిదని అధ్యక్షులు శ్రీ వానిలాల గోపాలకృష్ణయ్య ప్రకటిస్తూ, ఈ ఉత్తర్వులలో మాతృభాషలో విద్యాబోధన జరగాలన్న కృషికి విఘాతం కలిగిందని. ఇకముందు తెలుగు విద్యార్థులందరూ అన్న అవమానం కలుగుతుందని అన్నారు.

శ్రీ వానిలాల వ్యక్తం చేసిన అభిప్రాయాలకు దృష్టిలో వుంచుకొని శ్రీ నరసింహారావు పై విధంగా అన్నారు.

శ్రీ నరసింహారావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, ఇంతకుముందు తెలుగులో పుస్తకాలు లేవు అన్నారు. అని ఇప్పుడు వచ్చాయి పల్లీ సమయానికి రాలేదు ఎవరు లాభం అంటున్నారు. ఇప్పుడు లేదా అని ప్రశ్నించిన మాదిరిగా. ఏదీ ఎమైనా 300 పైచిలుకు పుస్తకాలు వచ్చాయి మనం అవగాహన పెంచుకోవలసిన విషయం ఇంతకు ముందు అకాడమీకి వచ్చి అప్పచెప్పవలసి వచ్చింది ఇకముందు అకాడమీ ఉనికి లేకుండా పోతుంది అకాడమీ మంచిపేరు తెచ్చుకుంది. తాను నిర్వహించవలసిన కార్యక్రమాలు అయిపోయాయి అని వచ్చి మందికి పుస్తకాలు తుది స్వరూపం యిస్తేనే మంచిది అని శ్రీ నరసింహారావు అన్నారు.

అధ్యక్షత కార్యక్రమాలకు ప్రభుత్వం బలం, ప్రజా బలం లేదే మనమేమీ చేయలేం అకాడమీని మూసివేయడం మంచిది అకాడమీకి బహిరంగమైన బలం కలిగితేనే నిలవగలదు. లేదంటే ఇదివరకు వీనికృషి చాలు అని గౌరవప్రదంగా ఎంచి వెదు తెచ్చుకుంటే మంచిది అని శ్రీ పి. వి. అన్నారు.

తెలుగు అకాడమీ యింతవరకు చేసిన కృషిని శ్రీ వానిలాల అభినందిస్తూ, ఎన్నో ప్రాంతీయ భాషలలోనికి అనువాదం అయినా తెలుగులోనికి అనువాదం గెలిచెనో. వాస్తవానికి ఇలాంటి తరగతి ఉద్యోగుల సంఘాల ఎమ్మెల్యేల సంఘం ఒకటి శ్రీ వి. వంశీధర్ అధ్యక్షతన ఏర్పడింది.

వేలూరు, పెరమినమ పరిధిలో వున్న సర్వీస్ తరగతులపై ఒక సమగ్రమైన వివరణ పత్రాన్ని కమిషనరుకు సమర్పించాలని సమన్వయ సంఘం నిర్ణయించింది.

శ్రీకాకుళంలో సహకార గృహ నిర్మాణ సంస్థ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం, ఆగస్టు 13— ఇక్కడి కేంద్ర ప్రభుత్వోద్యోగులు, రైల్వేలో ఎనిమిదేళ్ళ నుండి పనిచేస్తున్న ఉద్యోగులు కలసి సహకార పద్ధతిలో గృహ నిర్మాణ సంస్థను రిజిస్టర్ చేశారు. దానికి జిల్లా కలెక్టరు శ్రీ మువ్వల వెంకటప్పయ్య ప్రారంభోత్సవం చేశారు. జిల్లా కోఆపరేటివ్ అధికారి శ్రీ ఎల్. పద్మనారాయణ సమక్షం అధ్యక్షత వహించారు. శ్రీ పి.ఎ.ఎస్. పట్నాయక్ స్వాగత వచనాన్ని సమర్పించారు.

ఈ సందర్భంగా శ్రీ పి.ఎ.ఎస్. పట్నాయక్ అధ్యక్షులు. శ్రీ వి. వెంకటరావు ఉపాధ్యక్షులు. శ్రీ వి. ఎస్. గుప్త కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

బ్యాంకు ఉత్సవం

శ్రీకాకుళం, ఆగస్టు 13— జిల్లా కలెక్టరు శ్రీ మువ్వల వెంకటప్పయ్య ఇక్కడి కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు నూతన భవనాన్ని ప్రారంభించారు. జిల్లా కోఆపరేటివ్ అధికారి శ్రీ రామచంద్రమౌళి అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టరు శ్రీ మువ్వల వెంకటప్పయ్య ఇక్కడి కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు నూతన భవనాన్ని ప్రారంభించారు. అధ్యక్షత వహించారు. శ్రీ రామచంద్రమౌళి అధ్యక్షత వహించారు.

బైలదిల్లానుంచి ఇనుప ఖనిజం రవాణా

ఆగ్నేయ రైల్వేలో కొత్తరకం వ్యాగన్‌ల వినియోగం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, ఆగస్టు 13— బైలదిల్లా నుంచి ఇనుప ఖనిజం రవాణాకు గాను ఆగ్నేయ రైల్వేలోని కిరండుల్ — విశాఖపట్టణం మధ్య కొత్త "వ్యాగన్ టైపు" వాగన్లను ప్రవేశపెట్టడం జరిగినట్టు ఆగ్నేయ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ టి. ఎస్. సాల్దానా విశాఖపట్నం ఇక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వెల్లడించారు.

ఈ కొత్త టైపు వాగన్ బ్యాగన్ ఒక్కొక్కటి 70 టన్నుల రవాణా చేయగలుగుతుంది. ఇంతకుముందు వున్న వాగన్ టైపు వ్యాగన్ 50 టన్నులు మాత్రమే చేరవేయగలిగేది. ఆగస్టు తొమ్మిదిముంది ఈ కొత్త వ్యాగన్లు వందమందికి ప్రవేశపెట్టారు. మరి 1600 వ్యాగన్లు కొనడం జరుగుతుంది ఇస్తారు.

ఈ కొత్త వ్యాగన్లు 50 కిలోమీటర్ల 3500 టన్నుల వరకు చేరవేయగలవు. ఇలా పట్టే రైలు రోజుకు ఒకటి చొప్పున పడితే ఎనిమిదికి ఏడు లక్షల టన్నుల ఇనుప ఖనిజం రవాణా చేయడం సాధ్యపడుతుంది.

ఈ వివరాలను తెలియజేస్తూ శ్రీ సాల్దానా రైల్వే సమ్మె వివరాలను ప్రస్తావించి ఆగ్నేయ రైల్వేలో సమ్మెలో పాల్గొన్న పెద్దమంది ఉద్యోగులను తిరిగి విధులలోకి తీసుకొనడం జరిగిందని. మిగిలిన కొందరు జరిగేటట్లు వున్నవని చెప్పారు.

31 వేల మంది ఉద్యోగులకు ఎక్స్‌గ్రేషియా ఇంక్రిమెంటు ఇవ్వడం జరిగిందని. సమ్మెలో పాల్గొనని ఉద్యోగులకు ఇవ్వడం జరిగిందని అయన తెలియజేశారు.

సమ్మెలో పాల్గొనని ఉద్యోగుల కుటుంబాలు. కుటుంబ రేషన్ 500 మందికి ఆగ్నేయ రైల్వేలో ఉద్యోగాలు ఇవ్వనట్టు కూడా అయన తెలియజేశారు.

ప్రకాశం జిల్లాలో నిరుద్యోగులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఒంగోలు, ఆగస్టు 13— ప్రకాశం జిల్లాలో ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజ్ లెక్కల ప్రకారం గత నెలాఖరు వరకు 15 313 మంది నిరుద్యోగులు వున్నట్టు జిల్లా ఎంప్లాయిమెంటు అధికారి శ్రీ ఎన్. శ్రీనివాసులు తెలియజేశారు.

కడచిన నెలలో ఎంప్లాయిమెంటు ఆఫీసు ద్వారా 794 మంది తమ పేర్లను నమోదు చేసుకొన్నారని ఆ నెలలో ఎంప్లాయిమెంటు ద్వారా 171 మందికి ఉద్యోగాలు లభించాయని అయన వివరించారు.

జిల్లాలో ఎంప్లాయిమెంటు ఆఫీసు ఏర్పడిన రోజుల నుంచి ఇప్పటివరకు మొత్తం 3,148 మందికి ఉద్యోగాలు లభించాయని శ్రీ శ్రీనివాసులు తెలియజేశారు.

రేలంగిలో దోపిడీ: ఇరువురి అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 13— ఇటీవల ఒక లారీ డ్రైవర్‌ను బెదిరించి దోపిడీ చేసిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి, దొంగిలించిన సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. వీరిద్దరు మాజీ నేరస్థులు.

ఆగస్టు 9 తేదీ రాత్రి వీరిద్దరు ఒక లారీని ప్రయాణికులు తమను దూసి బెదరించి, బంగారు నగలను, ఒక చేతిగడియారాన్ని దోచుకున్నారు.

ఢిల్లీలో శ్రీ కోరాడ నృత్య ప్రదర్శనలు

న్యూఢిల్లీ, ఆగస్టు 13— ప్రముఖ అంతర్జాతీయ నృత్య కళాకారులు, నాట్యాచార్య కోరాడ నరసింహారావు బృందం వారు కేంద్ర టూరిజం శాఖ ఆధ్వర్యాన ఇక్కడి విదేశీ యాత్రికులకోసం నృత్య ప్రదర్శనలు యిస్తున్నారు.

ఈ నెల 9 వ తేదీన జరిగిన నృత్య ప్రదర్శనానికి కేంద్ర టూరిజం శాఖ మంత్రి శ్రీమతి పర్వతనేని ఉషా అధ్యక్షత వహించగా శ్రీ కోరాడ నరసింహారావు పలు అంశాలు అయిన నృత్య కళకు చేస్తున్న సేవలను ప్రస్తుతించారు.

ప్రదర్శనం అనంతరం కేంద్ర మంత్రి శ్రీమతి పర్వతనేని మహిషి కళాకారులను సన్మానించారు.

తిరుపతిలో యోగ పరిశోధనా సంస్థ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఆగస్టు 13— వేదాంత నగర్ రోటరీ క్లబ్, స్థానిక వైద్య శిబిరం కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో మొన్న ఇక్కడ ఉచిత వైద్య శిబిరం ప్రారంభమైంది.

డాక్టరు పి. వెంకటరమణ అధ్యక్షతన నలుగురు వైద్యులు ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.

గ్రామీణ ప్రాంతాలలో కనీస వేతనాలు దుర్వినియోగం అవుతున్నాయి. వీటిని నివారించే పంథాలలో రాష్ట్రంలో వైద్య శిబిరాలు నిర్వహించాలని రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ కె. రామలింగారెడ్డి అభిప్రాయపడ్డారు. గ్రామీణులు అధిక సంఖ్యలో వివిధ వంశపారంపర్య రోగాలతో బాధపడుతున్నారు. అందువల్ల వైద్యులు గ్రామాలకు వెళ్ళి వైద్యం చేయాలని అయన హితవు చెప్పారు.

తిరుపతిలోని వారాయణాద్రిలో అంతర్జాతీయ యోగ పరిశోధనా కేంద్రం ఎర్పాటుగురించి ప్రస్తావిస్తూ అందుకోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వంద ఎకరాల స్థలాన్ని కేటాయించిందని శ్రీ మా ప్రకటించారు.

ఈ పరిశోధనా సంస్థ ఆయుర్వేదం లాంటి దేశీయ విద్యలను అభివృద్ధిపర్చడమేగాక, యోగాభ్యాసంలో పరిశోధనలకు తోడ్పడుతుందని అమెరికాలో గవర్నర్ పేర్కొన్నారు.

ఈ సంస్థకు మూడు కోట్ల వరకు పెట్టుబడి పెట్టేందుకు ఉదుతి దేవస్థానం ముందుకు వచ్చినట్టు కూడా అయన పేర్కొన్నారు.

రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ రాజవల్లు సమక్షం అధ్యక్షతవహిస్తూ ఉదయ వేళలకు కంటే జబ్బులను నయంచేయడానికి గ్రామీణ ప్రాంతాలలో వైద్య శిబిరాలను ఉపయోగించడం నెలకొల్పవలసిన ఆవశ్యకత కలదని అన్నారు.

డాక్టర్ పి. శివారెడ్డి మాట్లాడుతూ విజయనగరంలో నెలకొల్పిన ఈ ఉచిత వైద్య శిబిరం 50వ శిబిరమని ప్రకటించారు.

గూడూరు సబ్ కలెక్టరు శ్రీ వి. దానం స్వాగతం చెప్పారు.

మెడికల్ ఆఫీసర్ శ్రీ పి. రంగారెడ్డి మాట్లాడుతూ గూడూరు మైనపంపు శిబిరానికి 1200 వరకు మిర్చించారని. అందులో నుండి ఎరిక చేయడం జరిగిందని. ఇంతవరకు అపరేషన్లకు మెజ్యూమెంటి చేయడం జరిగిందని పేర్కొన్నారు.

మిగిలిన తరగతుల ఉద్యోగుల వేతనాలు కూడా తగినంతగా పెంచడానికి ఉన్నందుకు తగిరిందని అయన తెలియచేశారు.

ఖమ్మం జిల్లాలో గ్రామీణ విద్యుదీకరణ

శ్రీ బి. వెంకటప్పయ్య వాగానం

అశ్వారావుపేట ఆగస్టు 13—గ్రామీణ విద్యుదీకరణ పథకం చెర్మన్ శ్రీ బుర్రా వెంకటప్పయ్య ఇటీవల ఖమ్మంజిల్లాలోని అశ్వారావుపేట గ్రామాన్ని సందర్శించారు. అశ్వారావుపేట సమితి ప్రెసిడెంట్ శ్రీ కె. వి. రామారావు అధ్యక్షతన ఒక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

అశ్వారావుపేట, భద్రాచలం, కూనవరం, పర్ణశాల ప్రదేశం సమితులలో 86 అదనపు గ్రామాల అంతరాలతో మూడు ప్రాజెక్టులను మంజూరు చేయడానికి శ్రీ వి. వెంకటప్పయ్య వాగ్దానం చేశారు.

వి. డి. ఓ శ్రీ డి. కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

ఖాదీ గ్రామ పరిశ్రమల కమిషన్ చైర్మన్ రాష్ట్ర పర్యటన కార్యక్రమం

విజయవాడ, ఆగస్టు 13— అఖిలభారత ఖాదీ గ్రామ పరిశ్రమల కమిషన్ అధ్యక్షులు శ్రీ జి. రామచంద్రన్ 24 వ తేదీనుండి రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో పర్యటిస్తారు.

అయన నేడు బొంబాయి నుంచి విమానంలో హైదరాబాదుకు వచ్చి మర్నాడు విమానంలో విశాఖపట్నం వెళతారు. శ్రీ రామచంద్రన్ ఈ పర్యటనలో విశాఖపట్నం, తుని, కాకినాడ, పామర్రు, రాజమండ్రి, నీలాసాగరం, కడియపులంక, ఏలూరు, విజయవాడ, విశాఖపట్నం, ఎలికొండ, మెట్టపల్లి, కరీంనగర్ మొదలైన ప్రాంతాలను సందర్శిస్తారు.

23వ తేదీన ఉట్నూర్‌లోని వైదర్ ఇండస్ట్రియల్ ఎస్టేటును దూరారు. తరువాత హైదరాబాదులో రాష్ట్ర ఖాదీ పరిశ్రమల బోర్డు సభ్యులను కలుసుకొంటారు.

వివాహ మహోత్సవం

మద్రాసు ఆగస్టు 12— ప్రముఖ సినీ వ్యాపారులు, మద్రాసులోని హోటల్ నవరాత్ర డైరక్టరు శ్రీ మారంరెడ్డి రామరాఘవరెడ్డి కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి రమణి, గూడూరు ప్రముఖులు, సినీ వ్యాపారులు శ్రీ సిదారెడ్డి వెంకట కృష్ణారెడ్డి పుత్రుడు చిరంజీవి మహేంద్రరెడ్డి శుభకళ్యాణం ఇక్కడి మైలాపూర్‌లోగల రాజరాజేశ్వరి కళ్యాణ మండపంలో మంగళవారం వివాహం జరిగింది. ఈ వివాహానికి కుటుంబీకులు, బంధువులు, ప్రముఖులు హాజరయ్యారు.

కోట సమితిలో వైద్య సిబ్బందికి వేతనాలు

18 నెలలుగా చెలించడంలేదని కౌన్సిల్‌లో ఫిర్యాదు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 13— సమితుల అధీనంలో పనిచేస్తున్న వైద్య సిబ్బందికి 18 నెలలు అయినా వేతనాలు చెల్లించకపోవడం చూడగలమని వైద్య శాఖ మంత్రి శ్రీ కె. రామలింగారెడ్డి చెప్పారు. శాసనమండలిలో శ్రీ వై. పి. రంగారెడ్డి వేసిన ప్రశ్నకు సమాధానం చెబుతూ పై విధంగా అన్నారు.

నెల్లూరు జిల్లాలోని కోట, వింజమూరి సమితులలో వారాలు గడుచుకుంటే 14 మాసాలవారు వేతనాలు చెల్లించవలసివుంది. కాని గత ఏడు నెలల నుండి వేతనాలు చెల్లించడం జరిగిందని మంత్రి చెప్పారు.

కోట సమితిలో గత 18 మాసాలుగా వేతనాలు ఇవ్వడం లేదు శ్రీ వై. పి. రంగారెడ్డి చేసిన ప్రశ్నకు పై సమాధానం జరిగిందని మంత్రి అంగీకరించారు.

స్వీపర్ నెల జీతం 355 కు హెచ్చింపు

రామచంద్రపురంలోని అల్యూమినియం పరిశ్రమలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 13— హైదరాబాద్ రామచంద్రపురంలోని అల్యూమినియం పరిశ్రమలో డివిజన్‌లో పనిచేసే స్వీపర్లకు (గదులు శుభ్రం చేసేవారు) ఇకముందు నెలకు 355 రూపాయల వేతనం లభిస్తుంది.

పారిశ్రామిక వివాదాల చట్టం కింద యాజమాన్యానికి, స్వీపర్లకు నడుమ జరిగిన ఒక ఒప్పందం ప్రకారం అల్యూమినియం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ కె. ఎం. రావు వెల్లడిస్తూ ఈ కెమికల్ ప్లాంట్‌లో పని చేసే కార్మికుల గరిష్ఠ వేతనం నెలకు 485 రూపాయల వరకు పెరుగుతుందని పేర్కొన్నారు.

మిగిలిన తరగతుల ఉద్యోగుల వేతనాలు కూడా తగినంతగా పెంచడానికి ఒప్పందం జరిగిందని అయన తెలియచేశారు.

నెల్లిమర్ల మిల్లులో 139 మంది కార్మికుల తొలగింపు

శ్రీ పద్మనాభరాజు విమర్శ

హైదరాబాద్, ఆగస్టు 13— నెల్లిమర్ల జనవరి మిల్లులో 139 మంది కార్మికులను పర్మినెంటు చేయకుండా తొలగించిన యాజమాన్యం వైఖరిని గర్హిస్తూ కార్మికసంఘం శ్రీ పద్మనాభరాజు ఒక ఎత్తకా ప్రకటన చేశారు.

ఫ్యాక్టరీ నెల రోజులపాటు లాకౌట్‌లో వున్న సమయంలో. ఆ మిల్లులో జరిగిన సంఘటనపై మెజిస్ట్రేటు విచారణ జరుపుతున్న సమయంలో కార్మికులను ఉద్యోగాలనుండి తీసివేస్తూ యాజమాన్యం గైకొన్న తర్కం దారా అక్రమంగా వున్నదని శ్రీ పద్మనాభరాజు తన ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ విషయంలో ముఖ్యమంత్రి వెంటనే జోక్యం కల్పించుకొని, మామూలుగా ఆ పరిశ్రమను నిర్వహించేందుకు కావలసిన ప్రశాంత వాతావరణాన్ని సృష్టించేందుకు పూనుకోవలసిందిగా, లాకౌట్ ఎత్తివేసేలా, కార్మికులను తొలగిస్తూ జారీచేసిన ఉత్తర్వులు రద్దయేలా చూడాలని అయన కోరారు.

హిందూపూర్ కాలేజి విద్యార్థుల సేవలు

అనంతపురం, ఆగస్టు 13— వ్యాధులను నివారణకు హిందూపూర్ కాలేజి విద్యార్థులు 15 రోజులపాటు నిర్వహించిన సేవా శిబిరం, కడచిన గురువారంనాడు పెనుకొండలో జరిగిన ఉత్సవంలో ముగిసింది. వరకు ఎస్.ఎస్.ఎల్.సి. పేపరు తుది శ్రీ సుదర్శనం అధ్యక్షతవహించారు.

గ్రామంలో మురికి కాల్వను విద్యార్థులు శుభ్రం చేశారు దీనిని కడచిన 12 సంవత్సరాలుగా చూసినవారు లేరు. దీనిని కొయ్యప్రసాద్ నిర్వహించారు.

సంధ్యాల ఎన్.జి.ఓ.ల సంఘం నూతన కార్యవర్గం

సంధ్యాల ఆగస్టు 13—స్థానిక ఎన్.జి.ఓ.లు ఇటీవల సమావేశమై ఈ కింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు:

అధ్యక్షుడు: శ్రీ ఎస్. ఎస్. మూర్తి, ఉపాధ్యక్షుడు: శ్రీ కె. హనుమంతు, కార్యదర్శి: శ్రీ ఎన్.సి. మీరయ్య, సహాయ కార్యదర్శి: శ్రీ పి శ్రీరామమూర్తి, కోశాధికారి: శ్రీ జి. వి. రామమూర్తి

సంధ్యాల ప్రైమరీ స్టోర్ కార్యవర్గం

సంధ్యాల ప్రైమరీ స్టోర్ లిమిటెడ్ సభ్యుల సమావేశము కింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు:

అధ్యక్షులు: శ్రీ మాపం వెంకటసుబ్బయ్య. కార్యదర్శి: శ్రీ పి. నాగభూషణం. డైరక్టరు: శ్రీయుతులు సి. వెంకటసుబ్బయ్య, ఎం. సుబ్రహ్మణ్యంగుప్త, కె. ఎస్. నారాయణ

హరిజనవాడలో కడుతున్న ఇళ్లు

ఇంకా పెద్దవిగా వుండవలెనని కరీంనగరం సభలో సూచన

కరీంనగరం ఆగస్టు 13— మొన్న కరీంనగరంలో జరిగిన హరిజనుల సభలో ఆదికాదులు, ఆనదికాదుల నిర్మాణంలో జాతీయ వ్యవసాయ కమిషన్ సభ్యులు శ్రీ రణధీర్ సింగ్ మాట్లాడుతూ దేశంలో 42మిలియన్ల హెక్టారు భూమి వృథాగా వున్నదని దాని సరిగా ఉపయోగానికి తేవలసిన తెలిపారు.

ప్రసంగం మొత్తంమీద పేదలు సరిగా వ్యవసాయానికి ఉపయోగించుకుంటున్న దేశం జపాన్ అని మనం ఎక్కువగా పేదల వృథా చేస్తామని శ్రీ సింగ్ అన్నారు

హరిజనులకోసం నిర్మించిన గృహాలు ఇంకా పెద్దవిగా, గ్రామానికి దగ్గరగా వుండవలెనని శ్రీ రణధీర్ సింగ్ మాదిరి చాడు

వివిధ ప్రాంతాలకు అనువుగా వుండేం అనాదులను తట్టుకునే విధంగా అభివృద్ధి చేయవలెనని మాజీ ఎం. పి. రమాపతిరావు అన్నారు.

సిరిసిల్ల సమితి అధ్యక్షులు శ్రీ పి. వెంకటయ్య పేదవారికి ఇచ్చే భూములను సమతలం చేయడానికి బుల్‌డోజర్లను ట్రాక్టర్లను అందచేయవలెనన్నారు.

వ్యవసాయ కాలు డైరెక్టర్ శ్రీ టి. ఆర్. వెంకట్రాయుడు మాట్లాడుతూ సమ్మిళితంగా సార్వకాంక్షిపుల్ పంట ఇంకా ఎక్కువ రాబడి వివ్వగలదని లాభదాయకమని చెప్పారు.

కలెక్టర్ పి. ఎ. శ్రీ జి. నారాయణరావు శ్రీ రణధీర్ సింగ్‌ను పరిచయం చేశారు.

వేములవాడ వస్త్ర విక్రేతల సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వేములవాడ ఆగస్టు 13— ఇటీవల కరీంనగరం జిల్లా వేములవాడలో వస్త్ర విక్రేతల సంఘానికి ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు:

అధ్యక్షులు: శ్రీ మామిండ పెంటయ్య, ఉపాధ్యక్షులు: శ్రీ నిజాం సంగ్రామోళ్, ప్రధాన కార్యదర్శి: శ్రీ చిలుమల వీరేశం, సహాయ కార్యదర్శి: శ్రీ దగ్గుబోయిన వెంకటేశం, కోశాధికారి: శ్రీ ఎం. వీరేశం.

సిరిసిల్ల తాలూకా చేనేత సంఘాల సిబ్బంది సంఘం

వేములవాడ ఆగస్టు 13—కరీంనగరం జిల్లా సిరిసిల్ల తాలూకాలోని చేనేత సహకార సంఘాల సిబ్బంది సంఘానికి మొన్న ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: శ్రీ ఎం. బలరాం, ఉపాధ్యక్షులు: శ్రీ ఎం. హనుమయ్య, కార్యదర్శి: శ్రీ మెడుగు శ్రీనివాస్, సహాయ కార్యదర్శి శ్రీ వి. శ్రీనివాస్, కోశాధికారి: శ్రీ జి. నరసయ్య, విద్యుత్తుగా శ్రీయుతులు నగుల హనుమయ్య, డి. తిరుపతయ్య, కొండం వెంకటేశం, వి. కృష్ణహరి, బి. మల్లేశం.

అధ్యయన సంఘం రాక

వేములవాడ, ఆగస్టు 13— దేశంలో వివిధ గ్రామీణ విద్యుదీకరణ పథకాలలో అత్యుత్తమ స్థాయిలో నిర్వహిస్తున్న సిరిసిల్ల విద్యుత్ శక్తి సహకార సంఘాన్ని నిర్వహణను పరిశీలించడానికి పూనా సహకార సంఘాల నిర్వహణ పథకాలలో శిక్షణ పొందుతున్న పట్టణాలలో కూడిన ఎం. యాన బృందం శ్రీ దత్తాత్రేయకళ్యాణ మొన్న సిరిసిల్లకు వచ్చింది.

ఈ బృందంవారు సిరిసిల్ల విద్యుత్ శక్తి సహకార సంఘాన్ని ఆ సంఘం విద్యుద్దీకరించిన పిర్నపల్లి, తిమ్మాపురం గ్రామాలను సందర్శించారు.

వెంకటగిరి సమితి అధ్యక్షుని తొలగింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 13 — నెల్లూరు జిల్లా వెంకటగిరి పంచాయతి సమితి అధ్యక్షుడిని మంచి శ్రీ పి. రాఘవరెడ్డిని తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

జూలై మూడవ తేదీన సమితి సమావేశంలో అయిదింట మూడు వంతులు నిధ్యులు అయనను సమర్థించలేదు

వర్గీకృత ప్రకటన

సవరణ

తణుకు గ్రామ పంచాయతీ

6-8-1974 ఆంధ్రజ్యోతి 3వ పేజీలో ప్రకటించబడిన తణుకు గ్రామ పంచ

మండపాక గ్రామ పంచాయతీ టెండరు నోటీసు

పశ్చిమ గోదావరిజిల్లా ఉణుకుతాలూకా మండపాక గ్రామపంచాయతీకి ఈదిగువ పేర్కొనబడిన సామాను సప్లయిచేయుటకు ది. 27-8-74 వ తేదీ సా॥ 4.00 గంటల వరకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గారిచే టెండర్లు స్వీకరించబడి అదేరోజు సా॥ 4.30 గంటలకు హాజరైన టెండర్దార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

డిపాజిట్

1. వైర్ బ్రాడ్‌కాస్టింగుకు కావలసిన యాంప్లిఫైర్లు, రేడియో, వగైరా సప్లయి చేయుటకు — రు. 50/-
2. నాటుడు వర్క్సు సామానులు — రు. 25/-
3. కలరా మందులు వగైరా — రు. 25/-

(సం) జి. వెంకటనారాయణ.
కార్యనిర్వాహణాధికారి.

తేది 10-8-74



1) మోడలింగ్ (ఫ్యాషన్ పెరేడ్) పోటీలు (స్త్రీలకుమాత్రమే) జరుపబడును. వివరాలకు :— నటరాజ నృత్యనికేతన్, విజయవాడ-10.

2) జానపద వాయిద్య పోటీలు, అంత్యాక్షరీ పాటల పోటీలు వివరాలకు :— కమర్షియల్ రేడియో అడ్వర్‌టయిజింగ్ సర్వీస్, పున్నమ్మతోట, విజయవాడ.

రేపే అవధిలేని వినోదానికి శృంగార సౌధద్వారాలు
విజయవాడ-నవరంగ్ (ఎ. సి.)లో
తెరువబడుచున్నాయి

15-8-74 న 5 ఆటలు

ఉదయం 9-30, మధ్యాహ్నం 1-00, 3-30, సాయం 6-30, రాత్రి 9-30

16, 17, 18 — రోజూ 4 ఆటలు

ప్రతిరోజు 3 ఆటలు

వైట్ పిరి పిలో బాగాది. ఆంగ్లిక అయిన ఈ చిత్రం పారిస్‌రాత్రుల శృంగార విలాస జీవనానికి ప్రతిబింబం. ఇంతకు ముందెన్నడూ చూపబడని నృత్యాలు. చూడ వుంటివి ప్రదర్శనలు.

పారిస్‌లో రాత్రిరాణులు

(కలర్) నెం. 2 పెద్దలకు మాత్రమే

ప్రసిద్ధి పొందిన "పారిస్ దాంపెస్" రెండవభాగం పరిమ దేశాలలో "X" సర్టిఫికేటు పొందిన ఏకైక చిత్రం.

అద్భుతమైన 3 వ వారం : హైద్రాబాద్—రామకృష్ణా
70 ఎమ్. ఎమ్. (ఎ. సి.) లో

SUVARNA

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao

రెండవ టెస్ట్‌లో ఇంగ్లండ్ విజయం పొందే సూచన

లండన్, ఆగస్టు 13— రెండవ టెస్ట్‌లో విజయం పొందటానికి 87 పరుగులు మాత్రం చేయవలసివున్న ఇంగ్లండ్ నిర్ణీత వష్టంలేకుండా 27 పరుగులు చేసింది. ఆటకు వేడంతా వ్యవధి వున్నది.

అంతకుముందు బారీ వరం కారణంగా ఆట ప్రారంభం కావడం టీ విరామ సమయం వరకు సాధ్యపడలేదు. ఆట ప్రారంభమయిన తర్వాత ఇంగ్లండ్ ఆప్ స్పిన్నర్ డెరెక్ అండర్‌వుడ్ బంతి బాగా స్పిన్ చేసి పాకిస్తాన్ జట్టును భయపెట్టాడు. ఓవర్‌కి నీరు చేరిందని అంతకు ముందు పాకిస్తాన్ జట్టు నిరసన తెలిపింది. పాకిస్తాన్ రెండవ ఇన్నింగ్స్‌లో 226 పరుగులకు ఆలౌట్ అయింది.

అండర్‌వుడ్ రెండవ ఇన్నింగ్స్‌లో 51 పరుగులు యిచ్చి ఎనిమిది వికెట్లు తీసుకున్నాడు. మొదటి ఇన్నింగ్స్‌లో కూడా ఆయన 20 పరుగులకు ఆరుగురు పాకిస్తాన్ వికెట్లు పడగొట్టాడు.

అండర్‌వుడ్ అంత సమర్థవంతంగా వికెట్లు పడగొట్టడం ఇంగ్లండ్ అభిమానులనే కాక తటస్థులను కూడా ఆశ్చర్యానికి గురిచేసింది. అండర్‌వుడ్ ఒకడుగు ఒక్కపరుగు కూడా యివ్వకుండా ఆరుగురు వికెట్లు తీసుకున్నాడు.

పిచ్చి కాపాడడంలో అధికారుల అసమర్థతను అంతకు ముందు పాకిస్తాన్ జట్టు మేనేజరు ఉమర్ ఖురేషి ఘాటుగా విమర్శించాడు. ఆయన ఎం. సి. సి. కి ఈ విషయమై లేఖ కూడా తెలిపాడు.

ఈ వివాదానికి తోడు తీరపే గదిలో పీలింగ్ కూలి ఎడిడంపల పాట్టాలర్ మైక్ హెండ్రిక్ గాయపడాడు.

స్కోరు వివరాలు: పాకిస్తాన్ మొదటి ఇన్నింగ్స్: తొమ్మిది వికెట్లకు 130 డిక్లేర్. రెండవ ఇన్నింగ్స్ 226 ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: 270. వికెట్ నష్టం లేకుండా 27 పరుగులు.

కర్నూలులో గ్రామీణ ఈత పోటీలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, ఆగస్టు 13— ఆంధ్ర ప్రదేశ్ క్రీడా మండలి వారు మొదటి అఖిల భారత గ్రామీణ ఈత పోటీలను నిన్న ఇక్కడి మహాత్మా గాంధీ స్విమ్మింగ్ పూల్‌లో నిర్వహించారు. శ్రీకాకుళం, కృష్ణా, కర్నూలు జిల్లాలకు చెందిన 14 మంది క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారు.

శ్రీకాకుళానికి చెందిన శ్రీ రుద్రయ్య 50 మీటర్ల పోటీని 42.1 సెకండ్ల కాలంలో ఈది ప్రథమ బహుమతిని పొందగా కృష్ణాజిల్లాకు చెందిన శ్రీ సోమన్న, శ్రీ కృష్ణమూర్తి ద్వితీయ, తృతీయ బహుమతులను గెల్చుకున్నారు.

నూరు మీటర్ల పోటీలో శ్రీకాకుళానికి చెందిన శ్రీ రుద్రయ్య ప్రథమ బహుమతి పొందాడు. కృష్ణా జిల్లాకు చెందిన శ్రీ ఎర్రన్న ద్వితీయ బహుమతిని, శ్రీకాకుళానికి చెందిన శ్రీ లక్ష్మయ్య తృతీయ బహుమతి పొందాడు.

800 మీటర్ల పోటీలో శ్రీకాకుళానికి చెందిన శ్రీ రాజులు ప్రథమ బహుమతి, శ్రీ పోలేశు ద్వితీయ బహుమతి, శ్రీ సూర్యనారాయణ తృతీయ బహుమతి పొందాడు.

జిల్లా కలెక్టర్ శ్రీ కోటలింగం పోటీలలో పాల్గొన్నవారి పద్దేశించి ప్రసంగించారు. ఈ పోటీలలో పాల్గొన్న అఖిల భారత పోటీలలో పాల్గొనడానికి శక్తివంతులయ్యారని ఉద్బోధించారు.

హైదరాబాద్‌లో నిర్వహించే కోచింగ్ క్యాంపుకు పోటీదారు జాబితాను డి. ఇ. డి. శ్రీ వి. వి. వర్మకు ప్రకటించారు.

తొలుత వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీ భీమరాజు కూడా ప్రసంగించారు. జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ రామచంద్రారెడ్డి వందన సమర్పణ చేశారు.

దారుణ దురాగతం

ఇక్కడికి 20 మైళ్ళ దూరంలోవున్న మహబూబ్‌నగర్ జిల్లాలోని అలంపూర్ తాలూకాకు చెందిన రామాపురం గ్రామంలో 48 సంవత్సరాల వీరన్న అనే వ్యక్తి నిన్న తెల్లవారు ఝామున కాలకృత్యాలు తీర్చుకునేందుకు గ్రామ పొలిమేరల వద్దకు వెళ్ళినప్పుడు కొందరు వ్యక్తులు అతనిపై దాడిచేసి బలవంతంగా అతని తమ గుడ్లను పెరికివేశారు. అతనికి కర్నూలు జనరల్ ఆసుపత్రిలో చేర్చారు. ప్రజలకు కాపు కాసి కంటిచూపు పోయేటట్లు చేశారు.

గ్రీసుకు టర్కీ అల్టిమేటమ్

అంకారా, ఆగస్టు 13— సైప్రస్ రాజ్యాంగ వ్యవస్థపై టర్కీకి వున్న ప్రతిపాదనలను గ్రీస్ 24 గంటలలో ఆమోదించవలసివున్నదని టర్కీ విదేశాంగ మంత్రి బులెంట్ ఎసెవిట్ నేడు హెచ్చరించారు.

అయితే ఈ హెచ్చరికను గ్రీస్ ఎట్లాంటి కోరబోతే ఏమి జరుగుతుందనేది ఆయన చెప్పలేదు. ప్రస్తుతం నిన్న రెండు గంటలపాటు తమ మంత్రివర్గ సహచరులతో తర్జనభర్జనలు పడ్డారు.

కాలం ఎంతో విలువైనదిగా టర్కీ భావిస్తున్నదని, సైప్రస్‌లో శాంతిపాధనకు ఒక మార్గాన్ని రూపొందించే అవకాశాలు రోజులు గడిచినకొలదీ క్షీణిస్తున్నాయని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జనీవాలో జరుగుతున్న సంప్రతింపులలో పాల్గొంటున్న తమ దేశం ప్రతినిధివర్గంతో ఆయన ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నారు.

సైప్రస్‌పై ఆదు రోజులుగా ఎయిర్‌టెల్ తర్జనభర్జనలు జరుగుతున్నాయి. ఆయన పేర్కొంటూ అధికారస్థాయి చర్చలు త్వరితంగా ప్రారంభంకావాలని ఎసెవిట్ కోరారు.

జనీవాలో జరుగుతున్న సంప్రతింపులను బ్రిటన్ మధ్యవర్తిత్వం నెరపుతున్నది.

శాంతి సమావేశం వాయిదా

జనీవా, ఆగస్టు 13— సైప్రస్ విషయంపై ఇక్కడ జరుగుతున్న శాంతి సమావేశం టర్కీలు, గ్రీసు, గ్రీక్ సైప్రియట్ మధ్య అంగీకారం కుదిరకపోవడం కారణంగా రేపటికి వాయిదా పడింది.

అంతకు ముందు టర్కీ విదేశాంగ మంత్రి జారీ చేస్తున్న తమ దేశం ప్రతిపాదనలను సమర్పిస్తూ సమావేశం వాయిదా పడకపోతే రాత్రికి తన్నులు కొనసాగనున్నవని ఫైరింగ్ రిపబ్లిక్ ఎర్పాటును టర్కీ కోరుతున్నది.

అయితే రాత్రి సమావేశానికి గ్రీక్ విదేశాంగ మంత్రి రాలేదు. నేడు జరగనున్న సమావేశంలో గ్రీక్ ప్రతినిధులు ఎదురు ప్రతిపాదనలు చేయనున్నట్టు ప్రతిపక్షవర్గం ప్రతినిధి ఒకరు చెప్పారు.

టర్కీ ప్రతిపాదనలు గ్రీస్‌కు అంగీకారం కానట్లయితే, సమావేశం ముగిసిపోవలసి వస్తుందని టర్కీ విదేశాంగ మంత్రి టురన్ గున్సు హెచ్చరించారు.

సమితి ప్రతినిధి ప్రకటన

నికోసియా, ఆగస్టు 13— గ్రీక్, గ్రీక్ సైప్రియట్ దళాలు టర్కిష్ సైప్రియట్ ప్రాంతాలను ఖాళీ చేసి 13 మంది టర్కిష్ బందీలను ఎదుటివారు చేతనయితే వారి ప్రతినిధి నిన్న ఇక్కడి ప్రకటించారు. ఇది విడుదలైన మహిళా ఉద్యోగి టర్కిష్ సైప్రియట్ అధికారులు మాదా తీసుకోగలరన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

అమెరికా ఖండన

వాషింగ్టన్, ఆగస్టు 13— సైప్రస్ వివాదంలో తన వైఖరి టర్కీకి అనుకూలంగా మారుతున్నదన్న అమెరికా విదేశాంగ శాఖ నిన్న ఖండించింది.

అక్కడి యుద్ధ విరమణను పాటించేటట్లు శాంతి సాధించడమే మొదటి మంచి అని కాన్సులర్ వ్యవహారాల విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

టర్కీ రేడియో ఆరోపణ

అంకారా, ఆగస్టు 13— సైప్రస్‌లోని తన పౌరులను రక్షించుకునేందుకు గ్రీస్ గూర్ఖా దళాలను పంపించినట్లు టర్కీ రేడియో హెచ్చరించింది. టర్కీ సైన్యాలను ఈ విధంగా అదేపనిగా పంపడం అనవసరమని కూడా రేడియో హెచ్చరించింది.

ఇలావుండగా 400 మంది కంటే నౌకాదళాన్ని గూర్ఖా దళాన్ని సైప్రస్‌కు పంపుతున్నట్టు అధికారులు ప్రకటించారు. అవి అప్పుడప్పుడు లండన్ వారు తెలుపుతున్నారు.

గ్రీస్ సన్నద్ధత

ఏథెన్స్, ఆగస్టు 13— గ్రీక్ రాజకీయ పార్టీలు, వైద్యాధికారులు నిన్న సమావేశమయ్యారు. టర్కీ వైఖరిపట్ల పూర్తి గమనించారు. సైప్రస్‌కు ఏథెన్స్ అన్ని విధాలుగా సంసిద్ధం.

యూరప్‌లో నాటో సైన్యాల ఉనికి

చైనా సమరిస్తున్నట్టు అమెరికన్ సెనెటరు ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 13— ఎక్కువ యూరప్‌లో నాటో సైన్యాల ఉనికిని చైనా కోరుతున్నదని. ఆ ప్రాంతం నుంచి అమెరికా సైన్యాల ఉపసంహరణ జరగకూడదని కోరుతున్నదని డెమొక్రాటిక్ సెనెటర్ హెన్రీ జాక్సన్ చెబుతున్నారు.

ఎక్కువ ప్రాంతంలో నాటో ఒకడి తగ్గినట్లయితే తూర్పు దేశాలలో రాజకీయ సైనిక ఒత్తిడి ఎక్కువ తన దృష్టిని కేంద్రీకరించగలదని చైనా భయపడుతున్నట్లు ఆయన పేర్కొంటున్నారు.

సెనెట్ విదేశీ సంబంధాల కమిటీ నివేదిక కలో ఆయన ఈ విధంగా పేర్కొన్నారు. నివేదికను నిన్న ప్రకటించారు. ఆయన ఇటీవలనే చైనాలో పర్యటించి ఆ దేశపు నాయకులతో చర్చలు జరిపారు.

యుగోస్లావియా ప్రస్తుతం పరిణామదశలో వున్నదని, చెకోస్లోవాకియా వలె అక్కడ కూడా ఎక్కువ సైనిక ఇర్కు జరగవచ్చునని చైనా భావిస్తున్నదట.

ఇరాన్, పాకిస్తాన్ లోపలికి తన్నిరగా వున్నదని కూడా చైనా భావిస్తున్నట్టు జాక్సన్ తెలియజేశారు.

పాకిస్తాన్ ప్రదేశిక సమగ్రతకు ఏర్పడుతున్న ముప్పును అమెరికా నిర్లక్ష్యంచేసి చూస్తున్నదని కూడా చైనా అభిప్రాయం వ్యక్తంచేసినట్లు జాక్సన్ పేర్కొన్నారు.

శ్రీ నరేంద్రలూథర్

హైదరాబాద్, ఆగస్టు 13— హైదరాబాదు నగరి పురపాలక సంఘం ప్రత్యేకాధికారి శ్రీ నరేంద్రలూథర్ ఎదవ కాలాన్ని డిసెంబర్ 31 వ తేదివరకు పొడిగిస్తూ గవర్నరు ప్రకటించారు.

వర్తకులనుంచి ఏడులక్షల నగదు, ఆభరణాల పట్టివేత

ధన్‌బాద్‌లో ఆదాయం పన్ను అధికారులచే

ధన్‌బాద్, ఆగస్టు 13— ఢిల్లీ, కలకత్తాలకు చెందిన ఆదాయంపన్ను అధికారులు ఇద్దరు వర్తకుల ఇళ్ళపై జరిపిన దాడులలో ఏడు లక్షల రూపాయల నగదు, అభరణాలు దొరికినట్లు అధికార వర్గాల వల్ల తెలుస్తున్నది.

వివిధ పట్టణాలలో, వివిధ వ్యాపారులను మహారు తొమ్మిది లక్షల రూపాయల మేరకు డిపాజిట్ల మాదిరి స్వీకరించి ప్రజలకు 28 లక్షల రూపాయల మేరకు ఇన్సూరెన్స్ పాలసీలను కూడా స్వాధీనం చేసుకొన్నారు.

అంతేగాక ఇద్దరు వర్తకులలో ఒక వర్తకునికి చెందిన ఆలయంలోని విగ్రహం క్రింద 80 వేల రూపాయల నగదును కూడా పట్టుకొన్నారు.

ఆలీఘర్ యూనివర్సిటీ వాణిజ్య శాస్త్ర విభాగపు ప్రొఫెసర్ ఇయన్ హామీద్ ఇండియన్ పోస్టల్ సైన్సెస్ మ్యాగజీన్ చెయిర్మన్‌గా తిరిగి ఎన్నికైనట్లు తిరువేంద్రం వార్త.

రేపే
ఈ బిగువ కేంద్రములలో
ఉదయం ఆటతో ప్రారంభం!

విజయవాడ.....జైహింద్‌టాకీస్
విశాఖపట్నం.....లీలామహల్
విజయనగరం.వెంకటేశ్వర టాకీస్
కాకినాడ.....మినర్వా టాకీస్
రాజమండ్రి.....వెంకటనాగదేవి పిక్చర్‌ప్యాలెస్
గుంటూరు.....నాజ్ అప్సర థియేటర్
తెనాలి.....రాజ్యం పిక్చర్ ప్యాలెస్
నెల్లూరు.....శేష్‌మహల్
ఏలూరు..... వేదరాజు టాకీస్
మచిలీపట్నం...నవకళాథియేటర్
అనకాపల్లి.....రాజా పిక్చర్ ప్యాలెస్
శ్రీకాకుళం.....ఆంజనేయ థియేటర్
అమలాపురం.లీలామహల్
తణుకు.....వెంకటేశ్వర టాకీస్
తాడేపల్లిగూడెం..విజయా టాకీస్
భీమవరం.....స్వామిజీ టాకీస్
చీరాల.....నాజ్ థియేటర్
ఒంగోలు.....రామకృష్ణ టాకీస్ థియేటర్స్
కడప.....రహత్ టాకీస్
కర్నూలు.....బాండ్ టాకీస్
అనంతపూర్.....శ్రీకంఠం టాకీస్
బళ్ళారి.....రాయల్ పిక్చర్ ప్యాలెస్
మదనపల్లి.....ఉషా టాకీస్
గుడివాడ.....నీలామహల్
మహబూబ్‌నగర్....అశోక్ టాకీస్
హైదరాబాద్.....సాగర్ టాకీస్
హైదరాబాద్.....మీరా టాకీస్
హైదరాబాద్.....అప్సరా టాకీస్
సికింద్రాబాద్...అంజలీ టాకీస్
వరంగల్లు.....లక్ష్మీ టాకీస్
నిజామాబాద్...రమేష్ టాకీస్
కరీంనగర్.....భారత్ టాకీస్
రాయచూర్....సిటీ టాకీస్

తదుపరి చిత్రం :
చిత్తూరు.... ప్రమీలటాకీస్
తిరుపతి .... జ్యోతి

ఎవిఎమ్ సమర్పించు
ఎమ్మెస్సెస్ వారి
నోము
ఈస్ట్‌మన్‌కలర్
దర్శకత్వం: పట్టు
సంగీతం: సత్యం మాటలు: పి.ఆర్. పంతి

AVM PRODUCTIONS
నిర్మాతలు:
మురుగన్, కుమరన్, సరవణన్, బాలు
విజయా లిమిటెడ్

విపణి వీధి

విజయవాడ, ఆగస్టు 13—

మిరపకాయలు క్వింటాల్	150.00
పసుపు	168.00
కందులు	215.00
కొబ్బరినూనె డబ్బా	197.00
వేరుశనగ నూనె	897.50
వేరుశనగ పప్పు (క్వింటాల్)	805.00
నువ్వులనూనె (ఎడికిలో లు)	02.03
పెండి	
కిలో	1.110.00
వంద గ్రాములు	11.10
బంగారం	
మూసా తులం	525.00
సావరిన్	420.00
పప్పులు	
కందిపప్పు	320.00 330.00
శనగపప్పు	296.00
పెసరపప్పు	235.00 245.00
మినపప్పు	240.00
బాయిమినప పప్పు	244.00
మైదా (90 కిలోలు)	208.00
రవ్వ	230.00 235.00
చింతపండు	
హిందూపురంలో ఒకటవరకం	430.00
రెండవరకం	380.00
మూడవరకం	—
కొబ్బరి కాయలు	
పాటుకాయలు వెయ్యి	740.00
పండుకాయలు	850.00
కొబ్బరికాయలు	800.00
పొగాకు	
ఉత్తరాది	690.00
మిర్చి	
గుంటూరులో జి. 1	625.00
జి. 2	600.00
వచ్చిమిర్చి లావు	140.00
" సన్నం	170.00
జొన్నలు	
పచ్చివి	150.00
మొక్కజొన్న	166.00
బెల్లం	
100 కిలోల ఒకటవరకం	195.00
రెండవరకం	186.00
తునలో ఒకటవ రకం	140.00
" రెండవరకం	120.00
" మూడవరకం	100.00
కుంకుళ్ళు	
ఒకటవరకం (క్వింటాలు)	230.00
ధనియాలు	367.05
శనగలు	238.00
" గుంటూరులో	8 0.00
" విజయనగరంలో	855.00
" ఆముదాలవలసలో	860.0
" మద్రాసులో	635.000
బొంబాయిలో రిడీ	1 130.00
కలకత్తాలో రిడీ	1.120.00
మద్రాసులో కిలో	1 155.00
" వంద గ్రాములు	11.75
" ప్రయిమరీ	514.00
" సావరిన్	420.00
మద్రాసులో సావరిన్	425.00
రెండవరకం	180.00
బియ్యం	
వెంబడ్లు	220.00
అక్కుబ్బు	182.00
చక్కెర	
మద్రాసులో	421.00
ప్రత్తి	
హామ్రులో ఎం. పి. యు. 5	521.60
ఆదోనిలో "హెచ్ 4"	549.00
" "లక్ష్మి"	335.40
" మంగారి	301.00
అనంతపురంలో తిల్లని	140.00
ధాన్యం	
వెంబడ్లు	
అక్కుబ్బు	115.33